
తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త





విశ్వరూపం చెంప తొలగింపుతో

# ముగిసిన గంగజాతర

## భారీ భద్రత నడుమ ప్రశాంతంగా పూజలు



తిరుపతి, మే 22ప్రభాతవార్త:

వారంరోజులపాటు అంగరంగవైభవంగా జరిగిన తిరుపతినగరగ్రామదేవత తాతయ్యగుంట గంగమ్మ ఆలయంలో జాతర వేడుకలు బుధవారం వేకువజామున విశ్వరూప చెంప తొలగింపుతో ముగిశాయి. చివరఘట్టంగా మంగళవారం రాత్రి అమ్మవారి ఆలయంప్రాంగణంలో విశ్వరూప స్థూపానికి మట్టిని తీసుకువచ్చి ప్రతిమను తయారుచేస్తారు. ఈ ప్రతిమకు ఆలయ అర్చకులు, కైకాలకులస్థులు పసుపు,కుంకుమ, పూలు,పండ్లు, చీర ,రవికె ధరింపజేసి ఎంతో ప్రాశస్త్యం నెలకొల్పుతారు. వేకువజామున అమ్మవారి ప్రతిమను పేరంటాలు భక్తిశ్రద్ధలతో వచ్చి చెంపను తొలగింపుతో ముగిశాయి. ఈ విశ్వరూప మట్టికోసం భక్తులు భారీగా రాత్రినుండి పడిగాపులు కాశారు. ఎంతో పవిత్రత, విశిష్టత ఉన్న మట్టిని భక్తులు తమవెంట తీసుకెళ్ళి పూజ గదిలో ఉంచుకుంటారు. ఆలయం వద్ద పోలీసు అధికారులు భారీ భద్రతతో ప్రశాంతంగా జరిగింది.




తెలుగురాష్ట్రాలు అభివృద్ధిచెందాలి

## తిరుమలలో తెలంగాణా సిఎం రేవంత్‌రెడ్డి



తిరుమల,మే 22ప్రభాతవార్తప్రతినిధి:

రెండు రాష్ట్రప్రభుత్వాలు కలసి పనిచేయాల్సిన అవసరం ఉందని, తెలుగురాష్ట్రాలు పరస్పరం సహకారం అందించుకోవాలని తెలం గాణా ముఖ్యమంత్రి కె.రేవంత్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. ముఖ్యమంత్రి హోదాలో రేవంత్‌రెడ్డి తొలిసారిగా తిరుమలకు చేరుకుని బుధవారం ఉదయం కుటుంబంతో కలసి శ్రీవారిని దర్శించుకున్నారు.

# భక్తిశ్రద్ధలతో గంగమ్మ నిమజ్జనం







నిమజ్జనానికి సిద్ధమైన చిత్తూరు నడివీధి గంగమ్మ, వంశపారంపర్య ధర్మకర్త, మాజీ ఎమ్మెల్యే సికె బాబుతో కలిసి గంగమ్మకు సారె తీసుకెళ్తున్న ఆయన కుమారుడు సాయి కృష్ణారెడ్డి

చిత్తూరు, మే 22 ప్రభాతవార్త:

చిత్తూరు నగర పరిధిలో రెండు రోజులుగా అట్టహాసంగా జరుగుతున్న గంగమ్మ జాతర బుధవారం రాత్రి గంగమ్మ తల్లి నిమజ్జనంతో ముగిసింది. గంగమ్మ నిమజ్జనం పురస్కరించుకొని చిత్తూరు నగర పోలీసులు నగర పరిధిలో విధించి ట్రాఫిక్ ఆంక్షల మధ్య గంగమ్మ తల్లి నిమజ్జనం ప్రశాంత వాతావరణంలో జరిగింది. చిత్తూరు నగరంలో ప్రతి ఏడాది నడివీధి గంగమ్మ జాతరను అత్యంత వైభవంగా నిర్వహించడం అనవాయితీగా వస్తోంది. చిత్తూరు నగరంలో నడివీధి గంగజాతర ఉత్సవాలు మంగళవారం ప్రారంభమైనప్పటికీ బుధవారం గంగజాతర వంశపారంపర్య ధర్మకర్త, మాజీ ఎమ్మెల్యే సికె బాబు తనయుడు సాయి కృష్ణారెడ్డి గంగమ్మకు సారె సమర్పించారు. పొన్నియమ్మన్ గుడి వీధి నుండి ప్రారంభమైన ఈ సారె ఊరేగింపు బజారు వీధిలో కొలువు తీరిన నడివీధి గంగమ్మ వరకు సాగింది. సాయంత్రం 5 గంటల నుండి బజారు వీధిలోని నడివీధి గంగమ్మ ఊరేగింపుగా నిమజ్జనానికి సిద్ధం అయ్యింది. గంగమ్మ ఊరేగింపుకు బయలుదేరడానికి ముందు ఓం శక్తి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై గంగమ్మకు అత్యంత భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించి తమ విన్యాసాలను ప్రారంభించారు.

ఓం శక్తి భక్తులు గంగమ్మ నిమజ్జనానికి బయలుదేరడానికి ముందు రోడ్లపై పెద్ద ప్రదర్శనలు నిర్వహించి తమ విన్యాసాలను ప్రదర్శించారు. ఓం శక్తి భక్తులు నాలుకలకు శూలాలు గ్రుచ్చుకోవడం, శరీరంకు ఒక కొక్కి తగిలించుకొని ఆ కొక్కితో ఒక ఇనుప తాడుతో పెద్ద వాహనంను కట్టి లాక్కొని వెళ్ళడం తదితర విన్యాసాలు ప్రజలను గగుర్పాటు కల్గించాయి. ఓం శక్తి భక్తులు లారీ నుండి కారు, ఆటోలు, మోటర్ సైకిళ్ళను తమ శరీరంలో కొక్కిలు తగిలించుకొని ఇనుప తాళ్లతో లాగి భక్తులను అబ్బురపరిచారు. గంగజాతర పురస్కరించుకొని నగర పరిధిలో పోలీసులు పక్కాగా ట్రాఫిక్‌ను కట్టడి చేశారు, గంగమ్మ నిమజ్జనం ప్రారంభమైన వెంటనే నగరంలోకి ప్రవేశించే అన్ని రహదారుల్లో భారీ వాహనాలను పోలీసులు నగరంలోకి ప్రవేశించకుండా కట్టడి చేశారు. చిత్తూరు గంగమ్మ నిమజ్జనం సందర్భంగా చిత్తూరు డిఎస్పీ ఆధ్వర్యంలో చిత్తూరు వన్‌టౌన్ ఇన్స్‌పెక్టర్ విశ్వనాధరెడ్డి, టుటౌన్ ఇన్స్‌పెక్టర్ ఉలసయ్యలు తమ సిబ్బందితో పక్కా బందోబస్తు ఏర్పాటు చేశారు.

# శ్రీతిరుపతి గంగమాంబ విశ్వరూప దర్శనం

కుప్పం, మే 22 ప్రభాతవార్త

కోరిన కోర్కెలు తీర్చే చల్లని తల్లి శ్రీ ప్రసన్న తిరుపతి గంగమాంబ అమ్మవారు విశ్వరూప దర్శనంతో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారి దర్శన భాగ్యం కోసం అశేష భక్త జనం ఆ చల్లని తల్లి చూపు కోసం ఉదయం నుండి రాత్రివరకు వేల సంఖ్యలో ఆలయంకు తండోపదండాలుగా చేరుకున్నారు. అమ్మా.. తల్లీ.. గంగమ్మా.. మమ్మల్ని చల్లంగ చూడమ్మా అంటూ భక్తులు కొంగు బంగారమైన మోక్ష ప్రదాయనిని మొక్కుకున్నారు. 24గంటలపాటు శిరస్సు ఊరేగింపు అనంతరం బుధవారం ఉదయం ఆలయం వద్దకు అమ్మవారి శిరస్సు చేరుకుంది. అనంతరం అమ్మవారిని బంగారు ఆభరణాలతో అల ంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఆలయ పూజారుల బృందం అమ్మవారికి పూజలు, మహామంగళహారతి నిర్వహించాక భక్తజన కోటి ఆలయంలో పోటెత్తింది. ఇసుకేస్తే రాలనంత జనం అమ్మవారి దర్శనం కోసం క్యూలైన్లలో బారులు తీరారు. ఉదయం నుండి రాత్రి 11గంటల వరకు ఆలయం వద్ద ఏర్పాటుచేసిన క్యూలైన్లు భక్తులతో కిటకిటలాడాయి.భక్తులు అమ్మవారి దర్శనం కోసం ఉత్సాహం చూపారు. మహోజ్వలిత శోభతో ప్రకాశిస్తూ దర్శనమిచ్చిన అమ్మ వారిని మరి ంత దగ్గరగా చూడాలని భక్తజన కోటి ఉబలాటపడ్డారు.టిటిడి తరపున అమ్మవారికి సారెను అధికారులు సమర్పించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా దర్శనం లభించేలా చర్యలు చేపట్టారు. అమ్మవారి దర్శనం అనంతరం శ్రీ ప్రసన్న ముత్తుమారెమ్మ ఆలయ ఆవరణలో భక్తులు భారీగా అమ్మవారికి జంతుబలులు ఇచ్చి మొక్కుబడులు చెల్లించుకున్నారు. ఆలయ ప్రాంగణంలో మహిళలు పెద్ద ఎత్తున పొంగళ్లు, చల్లిపిండిలతో అమ్మవారికి నైవేద్యం పెట్టారు. రాత్రి 11గంటల వరకు అమ్మవారి దర్శనం కొనసాగింది. తదనంతరం అమ్మవారిని ఆమె పుట్టింటికి తీసుకెళ్లిన అనంతరం అమ్మవారికి అక్కడ వడిబాల సమర్పించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున బాణ సంచా కాల్చారు. తదనంతరం అమ్మవారు జలవాసమేగే కార్యక్రమంను శాస్త్రోక్తంగా నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకున్న వారిలో ఎంపి రెడ్డెప్ప, ఎమ్మెల్సీలు భరత్, డా॥ కంచర్ల శ్రీకాంత్, జడ్పీఛైర్మన్ శ్రీనివాసులు, రెస్కో ఛైర్మన్ సెంధిల్‌కుమార్, ఆలయ ఛైర్మన్ కెఎ మంజునాథ్‌కుమార్, మున్సిపల్ ఛైర్మన్ డా॥ సుధీర్, ఎఎంసి ఛైర్మన్ విద్యాసాగర్, మున్సిపల్ వైస్ ఛైర్మన్ మునస్వామి, అర్చకులు సోముస్వామి, పూజారులు షణ్ముగం, బుజ్జి, ఇఒ చలపతి తదితరులు పాల్గొన్నారు.

**అమ్మవారి మొక్కుబడులకు విచిత్ర వేషాలు :**

ఏడాదికోసారి జరిగే శ్రీ తిరుపతి గంగమాంబ జాతరలో చివరి రోజైన బుధవారం అమ్మవారికి మొక్కుబడులు చెల్లించుటకు విచిత్ర వేషధారణలతో అమ్మవారిని దర్శించుకున్నారు. మొక్కులు కలిగిన పలువురు భక్తులు పురుష, స్త్రీ వేషధారణలతో అమ్మవారిని దర్శించుకున్నారు. పలువురు భక్తులు నోటికి శూలాలు గుచ్చుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

**జనసంద్రంగా మారిన కుప్పం**

శ్రీ తిరుపతి గంగమాంబ జాతర బుధవారం అమ్మవారి విశ్వరూప దర్శనం సందర్భంగా కుప్పం పట్టణం జనసంద్రంగా మారింది. పట్టణంలోని ప్రధాన రహదారితో పాటు ఇతర రహదారులన్నీ భక్తజనంతో నిండాయి. ఆంధ్ర ప్రాంత భకు ్తలే కాక కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలనుండి సైతం భక్తులు అధిక సంఖ్యలో కుప్పంకు తరలిరావడం జరిగింది. మరోవైపు పట్టణంలోని నేతాజీ రోడ్డు, ప్యాలస్ రోడ్డు, పోలీసు క్వార్టర్స్ ఎదురుగా భారీ సంఖ్యలో వివిధ రకాల దుకాణాలు వెలియడంతో భక్తజనమే కాక స్థానిక ప్రజలు కూడా వివిధ రకాల సామగ్రి కొనుగోళ్లకు అధిక సంఖ్యలో చేరారు. డిఎస్పీ శ్రీనాథ్ నేతృత్వంలో అర్బన్ సిఐ రమణ, ఎస్సైలు సుబ్బారెడ్డి, లక్ష్మీకాంత్, సుమన్, శివకుమార్‌ల అధ్వర్యంలో పోలీసులు మోహరించారు.

టెన్త్, ఇంటర్ సప్లిమెంటరీ

# పరీక్షల నిర్వహణకు పక్కా ఏర్పాట్లు

## జిల్లా రెవెన్యూ అధికారి బి.పుల్లయ్య



చిత్తూరు, మే 22 ప్రభాతవార్త:

జిల్లాలో టెన్త్, ఇంటర్మీడియేట్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణకు పక్కా ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా రెవెన్యూ అధికారి బి.పుల్లయ్య అధికారులను ఆదేశించారు. డిఆర్‌ఓ ఛాంబర్‌లో బుధవారం జిల్లా రెవెన్యూ అధికారి బి.పుల్లయ్య టెన్త్, ఇంటర్మీడియేట్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డిఆర్‌ఓ బి.పుల్లయ్య మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా శుక్రవారం నుండి టెన్త్, ఇంటర్మీడియేట్ సప్లిమెంటరీ పరీక్షలు ప్రారంభం కానున్నాయని, ఈ పరీక్షలను అధికారులు సమన్వయంతో ఎలాంటి ఇబ్బందులు లేకుండా సజావుగా నిర్వహించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఇంటర్మీడియేట్ పరీక్షలకు సంబంధించి ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు తిరిగి మధ్యాహ్నం 2.30 గంటల నుండి సాయంత్రం 5.30 గంటల వరకు పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అలాగే టెన్త్ సప్లిమెంటరీ పరీక్షలకు సంబంధించి ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇంటర్మీడియేట్ పరీక్షలకు సంబంధించి 31 పరీక్షా కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, ఇంటర్మీడియేట్ మొదటి సంవత్సరానికి సంబంధించి 7,442 మంది విద్యార్థులు, ఇంటర్మీడియేట్ రెండవ సంవత్సరానికి సంబంధించి 2,577 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారన్నారు. ఇంటర్మీడియేట్ పరీక్షలకు జూన్ 1వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. అలాగే టెన్త్ సప్లిమెంటరీ పరీక్షలు 15 పరీక్షా కేంద్రాల్లో 2,059 మంది విద్యార్థులు హాజరుకానున్నారన్నారు. ఇందులో బాలురు 1,302 మంది, బాలికలు 757 మంది టెన్త్ సప్లిమెంటరీ పరీక్షలకు హాజరు కానున్నారన్నారు. ఈ సమావేశంలో ఆర్‌ఐఓ సయ్యద్ మౌలా, జిల్లా విద్యాశాఖ అధికారి దేవరాజులు, వైద్య ఆరోగ్యశాఖ నుండి డాక్టర్ శిరీష తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి పోలీసు జిల్లాకు కొత్తసార్లు వచ్చారు !




సిఐగా విశ్వనాథచౌదరి, అలిపిరి సిఐగా రామారావు

తిరుపతి,మే 22ప్రభాతవార్త:

తిరుపతి జిల్లాలో ఎన్నికలు ముగిసిన అనంతరం జరిగిన పరిణామాలతో పోలీసుజిల్లాకు కొత్తసార్లు వచ్చారు. ఇప్పటికే జిల్లా ఎస్పీగా వి.హర్షవర్ధన్‌రాజు, తిరుపతి డిఎస్పీగా కె.రవిమనోహరచారి బాధ్యతలు చేపట్టారు. తాజాగా బుధవారం తిరుపతి ఎస్‌బి డిఎస్పీగా ఎం.వెంకటాద్రి, ఎస్‌బి సిఐగా విశ్వనాధ నాయుడు, అలిపిరి సిఐగా రామారావు తమ తమ స్థానాల్లో బాధ్యతలు స్వీకరించారు. వీరంతా రానున్న రోజుల్లో జరగనున్న ఓట్ల లెక్కింపు ప్రధాన ఘట్టంలో పారదర్శకంగా, పోలీసుశాఖ పరంగా పై అధికారులకు అన్ని విధాలా సహకారం అందించే బాధ్యత ఉంది. ఇప్పటికే ఎన్నికల తరువాత చోటు చేసు కున్న గొడవలు, ఉద్రిక్తతల నడుమ నలుగురు పోలీసు అధికారులను ఇసి సస్పెండ్ చేసిన విషయం విదితమే. నూతనంగా బాధ్యతలు చేపట్టిన వీళ్లంద రూ శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజలకు అవసరమైన సేవలందించనున్నారు.

చిన్నశేష, హంసవాహనంపై

# మువ్వ గోపాలుని సాక్షాత్కారం






చిన్నశేషవాహనం, హంసవాహనాలపై ఊరేగుతున్న శ్రీవారు

నారాయణవనం, మే 22 ప్రభాతవార్త :

నారాయణవనం పుణ్యక్షేత్రంలో వెలసిన పద్మావతీదేవి సమేత కల్యాణ వే ంకటేశ్వరుని వార్షిక బ్రహ్మోత్సవాలకు సంబందించి బుధవారం ఉద యం కల్యాణ వేంకటేశ్వరుడు చిన్నశేషవాహనాన్ని అధిరోహించి నగరవీధుల్లో భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. రాత్రి 8 గంటలకు కల్యాణ వేంకటేశ్వరున్ని హంసవాహనంపై అధిరోహించి మేళతాళాలు, మంగళవాయిద్యాల నడుమ భక్తులకు దర్శనంభాగ్యం కల్పించారు. భక్తులు అడుగడుగునా టెంకాయహారతులు, నైవేద్యం సమర్పించుకు న్నారు. అంతకుముందు ఉదయం ఆలయంలో సుప్రభాత సేవతో శ్రీవారిని మేల్కొల్పారు. తర్వాత నిత్యకట్ల, మొదటి గంట, భేరితాడనము నిర్వహిం చారు. చిన్నశేష వాహనంపై ఊరేగిన కల్యాణ వేంకటేశ్వరునికి ఘనంగా స్నపనతిరుమంజనం నిర్వహించారు. సుగంధద్రవ్యాలతో స్నపన తిరు మంజనం చేయడం భక్తలను విశేషంగా ఆకట్టు కుంది. సాయంత్రం 6గంటల నుంచి గంటపాటు ఊంజల్ మండపంలో ఊ ంజల్‌సేవను ఘనంగా ని ర్వహించారు. ఊంజల్‌సేవ సందర్భంగా అన్నమ య్య సంకీర్తలను వినిపించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీవారి సేవలో తరించారు. భక్తులు అడుగడుగునా టెంకాయహారతులు, నైవేద్యం సమర్పించుకున్నారు. భక్తులకు టిటిడి అధికారులు శ్రీవారి మహాప్రసాదాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీఇఓ నాగరత్న, ఎఇఓ పార్థసారధి, సూపర్‌టెండెంట్ ధర్మయ్య, ఆలయ పర్యవేక్షకులు నాగరాజు, ఆర్జితంఇన్స్‌పెక్టర్ భరత్, సివిల్ ఇంజనీర్ గురుప్రసాద్, వివిధ శాఖలకు చెందిన టిటిడి అధికారులు, అర్చకులు, భక్తులు

# తల్లిదండ్రులకు దిమ్మతిరిగే కార్పొరేటు దందా!



## స్పెషల్ డ్రైవ్ పేరుతో ఉపాధ్యాయులకు టార్గెట్లు

## తల్లిదండ్రుల బలహీనతే వీరి పెట్టుబడి

తిరుపతి విద్య, మే 22 ప్రభాతవార్త :

టెక్నో.. ఈ టెక్నో, ఈ స్మార్ట్ పేరుతో ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలు దందాను ప్రారంభించాయి. ఈ ఏడాది విద్యా సంవత్సరం ఇంకా ప్రారంభించక ముందే ప్రభుత్వ నిబంధనలను తొక్కి పెట్టి, రాబోయే విద్యా సంవత్సరానికి అడ్మిషన్లకు తెర లేపాయి. కార్పొరేట్ స్థాయిల్లో పలు రాయితీలను ఎరవేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను ఆకర్షించేందుకు సరికొత్త జిమ్మిక్కులు చేస్తున్నారు. కమీషన్లు, బోనస్లు, ఇంక్రిమెంట్ల పేరుతో సిబ్బందికి, టీచర్లకు పక్కా టార్గెట్ ఫిక్స్ చేస్తున్నారు. అప్లికేషన్ ఫీజు పేరుతో రూ. 2వేలు వసూలు చేస్తున్నాయి. ఇక ఫీజుల విషయానికి వస్తే అందరికీ దిమ్మ తిరగాల్సిందే. కేవలం నర్సరీ విద్యార్థికి రూ. 40 వేల నుంచి రూ.50 వేల వరకు వసూలు చేస్తున్నాయంటే మిగతా తరగతి విద్యార్థుల పరిస్థితి ఆలోచించుకోవచ్చు. ముందస్తు అడ్మిషన్లు తీసుకుంటే ఫీజులో రాయితీ వస్తుందని, అంతా ఒకేసారి చెల్లిస్తే ఇంకా ఎక్కువ రాయితీ వస్తుందని మాయమాటలు చెబుతున్నారు. పిల్లల బంగారు భవిష్యత్తు కోసం ఖర్చుకు వెనకాడని తల్లిదండ్రుల బలహీనతే వీరికి పెట్టుబడి, వీరి దందా ఇలా సాగుతున్న అధికారులు మాత్రం పట్టించుకోకపోవడం పలు విమర్శలకు తావిస్తోంది. ఈ ఏడాది 2024-25 విద్యా సంవత్సరం ఇంకా ప్రారంభించ కుండానే అడ్మిషన్ల కోసం ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలు ఆరాటపడుతున్నాయి. ఇప్పటికే ఉన్న విద్యార్థులను కొనసాగించడంతో పాటు కొత్తగా విద్యార్థులను కొనసాగించడంతో పాటు కొత్తగా విద్యార్థులను జాయిన్ కోసం గడిచిన నెల రోజుల నుంచి వేట ప్రారంభించాయి. విద్యార్థులు, తల్లిదండ్రులు ఆకర్షించేందుకు వినూత్న రీతిలో వీరు ముందుకు వెళ్తున్నారు. సిబిఎస్సి, ఐసిఎస్సి సిలబస్, ఇంటర్నేషనల్ స్కూల్ అంటూ బహిరంగ ప్రకటన చేయనప్పటికీ చాప కింద నీరుల తల్లిదండ్రులను ఫోన్‌లు చేసి మెసేజ్లు రూపంలో పంపుతూ స్వయంగా కలిసి ఆకర్షించే ప్రయత్నం చేస్తున్నారు. ఆంగ్లంలో బోధన, అపార అనుభవం, అంతర్జాతీయ సిలబస్, స్టాండర్డ్స్ పేరుతో మాయమాటలు చెబుతూ తల్లిదండ్రులను తమ మాట వినే విధంగా ప్రయత్నాలు చేస్తున్నారు.

**ఫీజుల మోతే మోత**

ప్రైవేటు కార్పొరేట్ విద్యా సంస్థల్లో ఫీజులు వివరాలు వింటుంటే దిమ్మ తిరుగుతోంది. ముందస్తు అడ్మిషన్ల కోసం దరఖాస్తుకే రూ.3500 నుండి రూ. 5500 వరకు తీసుకుంటున్నారు. ఇంకా టెస్టులు ఇతర ఖర్చులతో కలిపి అడ్మిషన్ల కోసం రూ. 4000 నుండి రూ. 8వేల వరకు గుంజుతున్నారు. నిబంధనలను పాటించకుండా ఇష్టానుసారంగా అడ్మిషన్లకు ప్రైవేటు కార్పొరేట్ విద్యా సంస్థలు ఇప్పటికే తెరలేపాయని చెప్పాలి. పదవ తరగతి వచ్చేసరికి ఫీజు, అడ్మిషన్ ఫీజు, డొనేషన్లు, స్కూల్ యూనిఫామ్, పుస్తకాలు ఇలా చెప్పుకుంటూ పోతే తల్లిదండ్రుల నడుండి ముక్కు పిండి వసూలు చేస్తూనే ఉన్నారు. విద్యా హక్కు చట్టం 2005 ప్రకారం ఏ పాఠశాలల్లో కూడా అడ్మిషన్ల కోసం టెస్టులు నిర్వహించకూడదు నిబంధనల ఉన్న అడ్డుకునేవారు లేకపోవడంతో ఈ సంస్థల చెప్పిందే వేదం. ఇక అడ్మిషన్ల కోసం సిబ్బందికి, టీచర్లకు ప్రత్యేక టార్గెట్ ఫిక్స్ చేస్తున్న సంస్థలు వారికి మార్కెట్‌లోకి దించుతున్నారు. ఇచ్చిన టార్గెట్ చేయకుంటే ఉద్యోగం ఉండదనే భయంతో వారు తప్పనిసరి పరిస్థితుల్లో తల్లిదండ్రులకు మాయమాటలు చెప్పి అడ్మిషన్లు తీసుకుంటున్నారు. ఇక తల్లిదండ్రులకు ప్రత్యేక ఆపర్లు ఇస్తున్న సంస్థలు ఫీజుల విషయంలో ముందుగా చెల్లించితే డిస్కౌంట్ అంటూ ప్రచారం చేస్తున్నాయి.

**- పర్యవేక్షించే వారేరి!**

ప్రైవేటు కార్పొరేట్‌తో పాటు ప్రభుత్వ పాఠశాలను పర్యవేక్షించేందుకు ప్రత్యేక వ్యవస్థ ఉంటుంది. ఇందులో వీరిని క్లస్టర్ రిసోర్స్ పర్సన్‌గా చెబుతుంటారు. జిల్లాలో ప్రతి ఎంఈఓ పరిధిలో పదుల సంఖ్యలో క్లస్టర్ రిసోర్స్ పర్సన్లు ఉంటారు. ప్రత్యేకించి నగర, మున్సిపల్, పట్టణ, మండల కేంద్రాల్లో వీరు పాఠశాలలన్నీ పర్యవేక్షించాల్సి ఉంటుంది. ప్రభుత్వ పాఠశాలల్లో వసతులు, ప్రైవేటు పాఠశాలలో జరిగే కార్యక్రమాలు, అక్రమ అడ్మిషన్లు, గుర్తింపు లేని పాఠశాల గుర్తింపు పూర్తి స్థాయిలో సమాచారం వీరు విద్యా శాఖ అధికారులకు చేరవేయాల్సి ఉంటుంది. అయితే ఎక్కువ శాతం సిఆర్పిలు పైరవీలకే పరిమితమయ్యారని ఆరోపణలు ఉన్నాయి. ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలు వీరికి పెద్ద ఎత్తున డబ్బులు మామూలు చెల్లించడంతో పర్యవేక్షణ లేకుండా ఉంటుంది. అక్రమ అడ్మిషన్లు, బలవంతపు వసూళ్లు జరుగుతున్న తల్లిదండ్రుల నుండి ఫిర్యాదులు వచ్చిన వీరు కనీసం పట్టించుకోవడం లేదని ఉన్నాయి.

## సుధీర్‌రెడ్డిని కలసిన వైకాపా మైనార్టీ నాయకులు

పుంగనూరు, మే 22 ప్రభాతవార్త :



నియోజకవర్గ వైకాపా యువ నాయకుడు, దివంగత పెద్దిరెడ్డి భాస్కర్‌రెడ్డి కుమారుడు పెద్దిరెడ్డి సుధీర్‌రెడ్డి జన్మదినం సందర్భంగా జిల్లా మైనార్టీ విభాగ నాయకుడు సిద్దిక్ బుధవారం బూరగమంద సుధీర్ స్వగృహంలో కలసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సిద్దిఖ్ మాట్లాడుతూ సుధీర్‌రెడ్డి క్రియాశీలక రాజకీయాలలో పెదనాన్న, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి బాటలో నడవడం ఎంతో గర్వకారణమన్నారు. ఈ సందర్భంగా సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ పుంగనూరు, పీలేరు నియోజకవర్గాల ప్రజలతో పాటూ జిల్లా వ్యాప్తంగా వైకాపా నాయకులు, కార్యకర్తలు అందరూ తనపట్ల చూపిన అభిమానాన్ని గుర్తుంచుకుంటానన్నారు. ఈసందర ్భంగా సిద్దిఖ్ దుబాయ్‌లో జూన్ 4న నిర్వహించనున్న విజయోత్సవాలను గురించి ఆయనకు వివరించారు. దుబాయ్‌తో పాటూ మూడు ప్రాంతాలలో జరిగే వైకాపా విజయోత్సవ వేడుకలకు సుధీర్‌రెడ్డిని ఆహ్వానించారు. కార్యక్రమంలో సిద్దిఖ్ వెంట సాదిక్, జబీర్, ముజీబ్, షావలీ, మదన్, నరేష్‌లతో పాటూ వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇంటి తాళం పగులగొట్టి చోరీ

పుంగనూరు, మే 22 ప్రభాతవార్త :



పట్టణంలో ఇంటి తాళాలు పగులగొట్టి విలువైన వస్తువులు, నగదు చోరీ చేసిన ఘటన మంగళవారం రాత్రి జరిగింది. పట్టణానికి శివార ్లలోని మేలుపట్లకు చెందిన ఓబులమ్మ అనే మహిళ తనకు అస్వస్థతగా ఉండడంతో ప్రభుత్వ వైద్యశాలకు చికిత్స కోసం మంగళవారం వెళ్ళింది. అనారోగ్యంతో రాత్రికి అక్కడే ఉండి వైద్యంచేసుకుని ఉదయం ఇంటికి వచ్చిన ఆమెకు ఇంటి తాళాలు పగులగొట్టి ఉండడం కనుపించింది. దీంతో ఈవిషయాన్ని ఆమె ఇరుగుపొరుగుకు తెలిపింది. దుండగులు ఆమె ఇంటిలోని చిన్న చిన్న బంగారు వస్తువులతో పాటూ, విలువైన సామాగ్రిని కూడా దోచుకుపోయారు. ఎవరో తెలిసిన వ్యక్తులే ఈ చోరీకు పాల్పడి ఉంటారని స్థానికులు భావిస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేశారు.

## తెదేపా కౌన్సిలర్‌పై వైకాపా కార్యకర్తల దాడి

**పోలీసులకు ఫిర్యాదు**

కుప్పం, మే 22 ప్రభాతవార్త



కుప్పం మున్సిపల్ పరిధి తంబి గానిపల్లికి చెందిన తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్ సెల్వ రాజ్, అశోక్‌కుమార్ లపై వైకాపా కార్య కర్తలు దాడికి పాల్పడినట్లు బాధితులు కుప్పం పోలీసులను ఆశ్రయించారు. దాడిలో గాయపడ్డ వారు కుప్పం ఏరియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ సంఘటనపై కౌన్సిలర్ సెల్వరాజ్ తన యుడు దినేష్ కుప్పం పోలీసులకు ఫిర్యాదు చేసిన మేరకు వివరాలిలా.. కౌన్సిలర్ సెల్వరాజ్, అశోక్ కుమార్, వైకాపా కార్యకర్తలు యమరాజు, సాయికిరణ్, నాగరత్నంలు స్థానికంగా ఉన్న ఓ గుజరీ షాపు వద్ద ఉన్నారని ఈ సమయంలో అభివృద్ధి విషయంలో, రోడ్ల విషయంలో కౌన్సిలర్ సెల్వరాజ్, వైకాపా కార్యకర్త యమరాజుల మధ్య వాగ్వివాదం జరిగిందని పేర్కొన్నారు. మీరంటే మీరే అభివృద్ధి చేయలేదనే వాగ్వివాదం కొంత ఉద్రిక్తతకు దారి తీయడంతో యమరాజు అతని అనుచరులు తన తండ్రి కౌన్సిలర్ సెల్వరాజ్, అశోక్‌కుమార్‌లపై ఒక్కసారిగా దాడికి దిగి చెర్, త్రాసుతో కొట్టి గాయపరచినట్లు ఫిర్యాదులో పేర్కొన్నాడు.

## శెట్టిపేటలో ఘనంగా గంగజాతర

చౌడేపల్లి, మే 22 ప్రభాతవార్త



చౌడేపల్లి మండలంలోని పంచాయతీ కేంద్రం శెట్టిపేటలో బుధవారం గంగజాతరను ఘనంగా నిర్వహించారు. మంగళవారం రాత్రి ఉత్సవమూర్తి గంగమ్మను నడివీధిలో నెలకొల్పి విశేష పూజలు చేసారు. రాత్రంతా మహిళలు గ్రామంలోని చుట్టు పక్కలున్న గ్రామ దేవతలను పిండి దీపాలతో ఆరాధించారు. పొట్టకూటి కోసం బయట ప్రాంతాలకు వెళ్ళిన వారందరూ జాతరకు తరలిరావడంతో శెట్టిపేటలో సందడి వాతావరణం నెలకొనింది.

## పశువుల సంరక్షణ చట్టాల అమలు నోడల్ అధికారిగా

**అడ్మిన్ ఎఎస్పీ ఆరీఫుల్లా**

చిత్తూరు, మే 22 ప్రభాతవార్త:

రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు పశువులు, జంతువుల సంరక్షణ చట్టాల అమలుకు జిల్లా నోడల్ అధికారిగా అడ్మిన్ ఎఎస్పీ ఆరీఫుల్లా నియమితులయ్యారు. రాష్ట్ర హైకోర్టు ఉత్తర్వుల మేరకు రాష్ట్ర డిజిపి హరీష్‌కుమార్ గుప్తా జారీ చేసిన ఆదేశాల మేరకు పశువులు, జంతువుల సంరక్షణ చట్టాల నియమావళి అమలుకు జిల్లా స్థాయి నోడల్ అధికారిగా అడ్మిన్ ఎఎస్పీ ఆరీఫుల్లాను నియమించినట్లు ఎస్పీ మణికంఠ చందోలు ఓ ప్రకటనలో తెలిపారు. జంతువల అక్రమ రవాణా, అక్రమ వధ విషయంలో ప్రజలకు ఎదైనా సమాచారం వున్నట్లైతే సత్వరం వారు 9440976701 లేదా పోలీస్ వాట్సాప్ నెంబర్ 9440900005 నెంబర్లకు ఫిర్యాదు చేయాలని ఎస్పీ కోరారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి బిసిజి వాక్సిన్

యాదమరి, మే 22 ప్రభాతవార్త:



అర్హులైన ప్రతి ఒక్కరికి బిసిబి వాక్సిన్ వేయించాలని యాదమరి పిహెచ్‌సి సిహెచ్‌ఓ లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. యాదమరి పిహెచ్‌సి ఆవరణలో మంగళవారం సిహెచ్‌ఓ లక్ష్మీనారాయణ క్షేత్ర స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు పైబడిన వారందరు వాక్సిన్ వేయించుకోవడానికి అర్హులన్నారు. మొదటి విడతగా ఈ వాక్సిన్‌ను 65 సంవత్సరాలు పైబడిన వారికి వేస్తున్నామన్నారు. వృద్ధులకు ఈ వాక్సిన్ వేయడం ద్వారా క్షయ వ్యాధి నివారణ అయ్యే అవకాశం వుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎన్‌ఎంలు, క్షేత్ర స్థాయి ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చేసిన పనులకు బిల్లుల నిలుపుదల

**– కూలీలను బెదిరిస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్**

పాలసముద్రం, మే 22 ప్రభాతవార్త:

పాలసముద్రం మండలం వనదుర్గాపురం పంచాయతీలో ఉపాధి పనులు చేసే కూలీలు చేసిన పనులకు డబ్బులు వస్తాయా! రావా! అని మీమాంస ఎదుర్కొంటున్నారు. వనదుర్గాపురం పంచాయతీలో విచిత్ర పరిస్థితి నెలకొంది. ఉపాధి పనుల ఫీల్డ్ అసిస్టెంట్‌గా కోడలు విధులు నిర్వర్తిస్తుండగా పంచాయతీ పరిధిలో కూలీలపై మామ పెత్తనం సాగిస్తుంటాడు. ఈ విషయం మండల స్థాయిలో ఎంపిడిఓ, ఎపిఓ, ఎంఇసిలు, టెక్నికల్ అసిస్టెంట్ అందరికి తెలిసినా వారు చూసి చూడనట్లు వ్యవహరిస్తుండటంతో కూలీలు సకాలంలో నగదు చెల్లింపులు జరుగకుండా ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడింది. గతంలో ఫీల్డ్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న ప్రస్తుత ఫీల్డ్ అసిసెంట్ మామపై ఆరోపణలు రావడంతో అధికారులు అతనిని ఫీల్డ్ అసిస్టెంట్‌గా విధుల నుండి తొలగించారు. డిప్యూటీ సిఎం నారాయణస్వామి కల్పించుకుని మళ్ళీ ఇది వరకు ఫీల్డ్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న వారి కుటుంబ సభ్యులను ఫీల్డ్ అసిస్టెంట్‌గా నియమించాలని స్పష్టం చేయడంతో డ్వామా అధికారులు గతంలో ఫీల్డ్ అసిస్టెంట్‌గా తొలగించబడ్డ మామ స్థానంలో ఆయన కోడలును ఫీల్డ్ అసిస్టెంట్‌గా నియమించారు. క్షేత్ర స్థాయిలో జరిగే ఉపాధి పనులను కోడలు పర్యవేక్షించకుండా ఇంటికే పరిమితం కావడంతో మామ అనధికారికంగా ఉపాధి కూలీలపై పెత్తనం చెలాయించడం ప్రారంభించాడు. తనకు అనుకూలంగా వున్న వారి పనులకు మాత్రం ఎలాంటి అభ్యంతరం లేకుండా ఉపాధి బిల్లులు ఒకే చేయించుకొని ఇతరుల పనులకు సంబంధించి బిల్లులు మంజూరు చేయకుండా అడ్డుకొనే వాడు. మండల స్థాయిలో ఫీల్డ్ అసిస్టెంట్‌కు రాజకీయ నాయకులు వత్తాసు పలుకుతుండటంతో జిల్లా స్థాయి అధికారులైనా ఈ విషయంపై దృష్టి సారించి ఉపాధి కూలీలకు తగు న్యాయం చేయడానికి చర్యలు తీసుకోవాలని కూలీలు కోరుతున్నారు.

## పెట్రోల్ బంకుల్లో లూజ్ విక్రయాలు చేపట్టరాదు

రామకుప్పం, మే 22 ప్రభాతవార్త



పెట్రోల్ బంకుల్లో ఎన్నికల కమీషన్ ఆదేశాలతో లూజ్ విక్రయాలు చేపట్టరాదని తహశీల్దార్ శ్రీనాథ్ ఆదేశించారు. బుధవారం స్థానిక ఇండియన్ పెట్రోల్ బంక్‌లో ఆయన తనిఖీ చేశారు. పెట్రోల్, డీజిల్‌లను బాటిళ్ళు, డ్రమ్ములు, పాత్రలు, కంటైనర్లలో విక్రయించరాదన్నారు. బంకుకు వచ్చే వాహనాల ట్యాంకులకు మాత్రమే పట్టాలన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే లైసెన్స్ రద్దుకు సిఫార్సు చేస్తామన్నారు. కార్యక్రమంలో విఆర్వో రాజేష్, మహేష్ పాల్గొన్నారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## నేడు అర్ధగిరిలో పౌర్ణమి వేడుకలు

తవణంపల్లె, మే 22 ప్రభాతవార్త:

ప్రముఖ పుణ్యక్షేత్రమైన అరగొండ అర్ధగిరి శ్రీవీరాంజనేయస్వామి దేవస్థానంలో బుధవారం పౌర్ణమి వేడుకలు నిర్వహించనున్నట్లు ఆలయ ఈఓ హనుమంతరావులు తెలిపారు. ఈమేరకు ఆలయంలో ఉదయం 9 గంటలకు స్వామివారి మూలవిరాట్‌కు శాస్త్రోక్తంగా ప్రత్యేక అభిషేకాలు, పూజలు, 11 గంటలకు ఆంజనేయ సుదర్శనహోమం, ఆకుపూజ, వడమాలసేవ, మధ్యాహ్నం సహస్రనామార్చన పూజా కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే రాత్రి 8 గంటలకు స్వామివారికి ప్రాకారోత్సవం వుంటుందని తెలిపారు. పౌర్ణమి సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చే భక్తుల సౌకర్యార్థం కావలసిన అన్ని ఏర్పాట్లును చేపట్టి పూర్తి చేసినట్లు వారు తెలిపారు.

## నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలి : డ్వామా పీడీ

కల్లూరు, మే 22 ప్రభాతవార్త



ఉపాధి హామీ పథకంలో క్షేత్ర సహాయ సిబ్బందికి ఉపాధి కూలీలను పెంచి నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలని జిల్లా నీటి యాజమాన్య సంస్థ పథక సంచాలకులు ఎన్.రాజశఖర్ అన్నారు. బుధవారం పులిచెర్లమండలంలోని కావేటిగారిపల్లె పంచాయతీలో జరుగుతున్న మినీ అమృత సరోవర్ పనులను ఆయన పరిశీలించారు. అనంతరం ఉపాధి కూలీలతో వేతనాలు సక్రమంగా వస్తున్నాయా లేదా దినసరి వేతనం ఎంత వస్తున్నది అని అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీలలో పనికి రాకుండా ఉండేటటువంటి కుటుంబాల వారికి సమావేశం నిర్వహించి పనికి వచ్చేలా చూడాలని ఆదేశాలు ఇచ్చారు. లేబర్ మొబిలైజేషన్‌లో రోజు వారీ లక్ష్యాలను సాధించడంలో వెనుకబడిన ఫీల్డ్ అసిస్టెంట్‌లపైన క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట అదనపు కార్యక్రమ అధికారి షౌకత్ ఆలీ, సాంకేతిక నిపుణులు కృష్ణయ్య, సాంకేతిక సహాయకులు ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## వాహనాలకు మాత్రమే పెట్రోలు ఇవ్వాలి

కల్లూరు, మే 22 ప్రభాతవార్త



పెట్రోలు బంకు యజమానులు వాహనదారులకు మాత్రమే వాహనాలలో పెట్రోలు నింపాలని సీసాలలో కాని క్యాన్‌లలో కాని నింపరాదని పులిచెర్ల తహశీల్దారు వసంత అన్నారు. బుదవారం ఆమెతో పాటు ఎంపీడీఓ సురేష్, ఈఓఆర్‌డీ యుగంధర్, వీఆర్వో దాము, పంచాయతీ కార్యదర్శి నాగరాజులు మంగళంపేటలోని వెంకటేశ్వర గంగమ్మ ఫిల్లింగ్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. ఈసంద ర్భంగా వారు పెట్రోలు డీజల్ సీసాలలో నింపరాదని ఆదేశిస్తూ ఆ ఆదేశాలను ఇండియన్ ఆయిల్ డీలర్ రాయల మోహన్‌కు అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు వాహనదారులు ఈవిషయాలను గమనించాలన్నారు. అన్ని పెట్రోలు బంకుల వారు ఈ ఆదేశాలను పాటించాలని చెప్పారు. ఎన్నికల కమిషన్ ఇచ్చిన ఆదేశాల మేరకు అందరు నడుచుకోవాలని కోరారు.

## 24న సదుంలో ఉచిత వైద్య శిబిరం

సదుం, మే 22 ప్రభాతవార్త

సదుంలోని ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఈనెల 24న ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేసినట్లు నిర్వహకులు పీలేరు అశ్వని హాస్పిటల్ సిబ్బంది బుధవారం తెలిపారు. ఈ శిబిరంలో గర్భిణిలకు, ఎముకలు, కీళ్ల నొప్పులు, వెన్నెముక సమస్యలకు సంబంధించి చికిత్సలు చేస్తామని చెప్పారు. మందులు ఉచితంగా అందజేస్తామన్నారు.

# గూడూరు డివిజన్

గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాలు

## 24 నుండి పదో తరగతి సప్లిమెంటరీ పరీక్షలు

**ఎంఈవో తోట వెంకటేశ్వర్లు**

వెంకటగిరి టౌన్, మే 22, ప్రభాతవార్త



ఈ నెల 24వ తేది నుండి పదో తరగతి సప్లమెంటరీ పరీక్షలను నిర్వహిస్తున్నట్లు ఎంఈవో తోట వెంకటేశ్వర్లు తెలిపారు. వెంకటగిరిలోని జిల్లా పరిషత్ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 24వ తేది నుండి 31వ తేది వరకు పరీక్షలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. ప్రతిరోజు ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.45 వరకు పరీక్షలు జరుగు తాయని చెప్పారు. 300 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నట్లు చెప్పారు.

## ఘనంగా నరసింహస్వామి జయంతి వేడుకలు

వెంకటగిరి టౌన్, మే 22 ప్రభాతవార్త



మండలంలోని వల్లివేడు గ్రామం వద్ద కొండపై వెలసిన లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో ఘనంగా నరసింహ స్వామి జయంతి వేడుకలు జరిగాయి. ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో స్వామి వారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. లక్ష్మీ నరసింహస్వామి కళ్యాణోత్సవం వైభవంగా జరిగింది. కళ్యాణోత్సవంలో భక్తులు పాల్గొని తిలకించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేసారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ అల్లం చంద్రమోహన్, వైసిపి పట్టణ కన్వీనర్ ఢిల్లీ బాబు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు చీరలు పంపిణీ

గూడూరు, మే 22 ప్రభాతవార్త



గూడూరు పట్టణంలోని ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో రమేష్ బేకరి అధినేత రమేష్, జయలక్ష్మిల 28వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా బుధవారం ప్రగతి ఆఫీస్ నందు కేక్‌ను కట్ చేసి వివాహ శుభాకాంక్షలు తెలియజేసారు. అనంతరం 50 మంది పేద మహిళలకు చీరలు, బిర్యానీ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షుడు కడివేటి చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సేవా దృక్పదాన్ని పెంపొందించుకోవాలన్నారు. యువత సేవా కార్యక్రమాలపై దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ కాటూరు శ్రీనివాసులు, యామిని, కడివేటి లక్ష్మి దేవి, గోపి, సుబ్బా రెడ్డి, రవి, వాకాటి రామ్మోహన్ రావు, రాము, కుమార్ నాయుడు, వెంకటేశ్వర్లు, శ్యామ్, మల్లికార్జునవెంకటకృష్ణయ్య, పిల్లిల శీను, కృష్ణారెడ్డి, నాగరాజు, ప్రసాద్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమంలో అన్నదానం

గూడూరు, మే 22, ప్రభాతవార్త




గూడూరు పట్టణంలోని ఓం సాయిరాం చారిటీస్ వృద్ధాశ్రమంలో ఆశ్రయం పొందుతున్న నిరాశ్రయులకు ఆంధ్ర మహిళా మండలి, ఇన్నర్ వీల్ క్లబ్ సభ్యులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్ర మహిళా మండలి గౌరవ అధ్యక్షురాలు డాక్టర్ రోహిణి మాట్లాడుతూ తమ క్లబ్ సభ్యురాలు సౌందర్యమ్మ తనయుడు పుట్టినరోజు సందర్భంగా వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి పిల్లలను ప్రయోజకులను చేస్తే కొంత మంది స్వార్థపరులు డబ్బులు చెల్లించి వృద్ధాశ్రమంలో తల్లిదండ్రులను విడిచి వెళ్లడం మంచి పద్ధతి కాదని సూచించారు. వృద్ధాప్యంలో వారికి కాస్తంత ప్రేమ అనురాగాలు పంచడంతో పాటు వారి ఆరోగ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత పిల్లలపై ఉందని తెలిపారు.

## పీర కుమార్‌కి డాక్టరేట్ ప్రదానం

గూడూరు, మే 22 ప్రభాతవార్త




గూడూరు పట్టణంలోని ఎస్‌కెఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎకనామిక్స్ లెక్చరర్‌గా పనిచేస్తున్న పీర కుమార్‌కి విక్రమ సింహపురి యూనివర్శిటీ డాక్టరేట్‌ను ప్రధానం చేసింది. ఈయన వృద్ధి, అస్థిరత, సరఫరా ప్రతిస్పందనలు (ఆంధ్ర ప్రదేశ్‌లోని ప్రధాన పంటలపై అధ్యయనం) అనే అంశంపై చేసిన పరిశోధనకు గాను అర్థశాస్త్రంలో డాక్టరేట్ ను పొందారు. సీనియర్ ప్రొఫెసర్ ఎస్‌ఆర్‌పి రమణారెడ్డి మార్గదర్శకత్వంలో పీర కుమార్ పరిశోధన చేసి విశ్వవిద్యాలయానికి సిద్ధాంతాన్ని సమర్పించారు. సిద్ధాంత పరిశీలనకు వచ్చిన బహిర్గత పరిశీలకులు ఈ సిద్ధాంతం సంతృప్తికరంగా ఉందని ప్రశంసించారు. పీర కుమార్ గతంలో వ్యవసాయాన్ని ప్రోత్సహించే వివిధ దూరదర్శన్ సప్తగిరి ఛానల్‌లో ప్రసారమైన టెలీ ఫిల్ములలో(కరువు సీమలో కాంతి రేఖలు, నవోదయం, మొదలైనవి) కథానాయకుడిగా కూడా నటించి ఉండడం విశేషం. యూనివర్శిటీ డాక్టరేట్ ప్రకటించడంతో కళాశాల అధ్యాపకులు మిత్రులతో సహా నెల్లూరు టివీ సినిమా నాటక రంగ కళాకారులు కూడా ఆయనను అభినందించారు. ఈ సందర్భంగా పీర కుమార్ మాట్లాడుతూ పరిశోధన పై ఆసక్తిని రేకెత్తించి మార్గదిశానిర్దేశం చేసిన గైడ్ సీనియర్ ప్రొఫెసర్ ఎస్‌ఆర్‌పి రమణారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## గొడవలకు దిగితే చర్యలు తప్పవు : సీఐ హరికృష్ణ

కోట, మే 22 ప్రభాతవార్త



వాకాడు సర్కిల్ పరిధిలోని కోట, వాకాడు, చిట్టమూరు మండలాల్లో జూన్ 4న సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ అనంతరం అనవసరంగా గొడవలకు పాల్పడితే తగు చర్యలు తీసుకుంటామని సీఐ హరికృష్ణ హెచ్చరించారు. బుధవారం కోట మండలంలోని కోట, గూడలి పంచాయతీ పరిధిలోని ప్రకాశం కాలనీ, కోటలోని రవినగర్ తదితర ప్రాంతాల్లో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కార్డన్ సెర్చ్ వాకాడు సీఐ హరికృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇందులో భాగంగా అనుమానాస్పద వ్యక్తుల ఇళ్లను తనిఖీ చేశారు. ఎటువంటి రికార్డులు లేని 20 ద్విచక్ర వాహనాలను, ఏడు ఆటోలను స్వాధీనం చేసుకొని కోట పోలీసుస్టేషన్‌కు తరలించారు. ఎన్నికల ఓట్లు లెక్కింపు సందర్భంగా 144 సెక్షన్ అమల్లో ఉంటుందని తెలిపారు. కార్డన్ సెర్చ్ కార్యక్రమంలో శ్రీసిటీ డీఎస్పీ పైడేశ్వరరావు, కోట ఎస్ఐ నాగబాబు, ఎస్ఐలు శ్రీకాంత్, పవన్‌కుమార్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## డివిసత్రంలో వర్షం ...

దొరవారిసత్రం మే 22 ప్రభాతవార్త;

మండలంలోని పూలతోటా, ఆనేపూడి, కొత్తపల్లి, దొరవారిసత్రం, ముచ్చలగుంట, మైలాంగం, నేలపట్టు, తదితర గ్రామాల్లో బుదవారం ఉరుములు మెరుపులతో కూడిన ఓమోస్తారు వర్షం కురిసింది. బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తన ద్రోణిప్రభావంతో వాతావరణంలో మార్పులు చోటుచేసుకొని వర్షాలు కురుస్తున్నాయి. ఈవర్షం కురవడంతో గ్రామాల్లో ప్రజలు ఎండతీవ్రత నుండి కొంతవరకు ఉపశమనం పొందారు. ఉదయం నుండి భానుడు భగభగ మంటూ మండుతూ ఉండి మధ్యహన సమయంలో ఒక్కసారిగా ఆకాశంలో నల్లటికారుమబ్బులు కమ్ముకొని ఉరుములు మెరుపులతో కూడిన వర్షం కురవడంతో ఉష్ణోగ్రతలు కొంతవరకు తగ్గుముఖం పడుతున్నాయి. కురుస్తున్న వార్షాలు ఎడగారుసాగుకు కొంత ఉపయోగకరంగా మారుతుంది, వర్షాలతో గ్రామీణ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## టోకెన్లు పొందిన వారందరికీ విత్తన శెనక్కాయలు పంపిణీ

చౌడేపల్లి, మే 22 ప్రభాతవార్త



టోకెన్లు పొందిన రైతులందరికీ విత్తన శెనక్కాయలు పంపిణీ చేస్తున్నట్లు పుంగనూరు వ్యవసాయ సంచాలకుడు శివకుమార్ అన్నారు. బుధవారం మండలంలోని చారాల, దుర్గసముద్రం, పుదిపట్ల పంచాయతీల్లోని ఆర్‌బికె కేంద్రాల్లో రైతులకు టెకెన్లు ఇచ్చే ప్రక్రియను ఆయన పర్యవేక్షించారు. 30కిలోల బస్తా రూ. 1710లు చెల్లించాలనీ, విత్తన శెనక్కాయలు తీసుకొన్న రైతులందరూ పొలాల్లోనే వేయాలన్నారు. లేకపోతే ప్రభుత్వం నుంచి రాయితీలు అందవన్నారు. మండల వ్యవసాయాధికారిణి జ్యోతమ్మ, ఆర్‌బికె సిబ్బంది పాల్గొన్నారు.

## వారం తిరగకనే...

**కార్యాలయ నిర్మాణం పూర్తి చేసిన ఇఓ చంద్రమౌళి**

బోయకొండ(చౌడేపల్లి), మే 22 ప్రభాతవార్త



అగ్నిప్రమాదం సంభవించి వారం తిరగకనే ఇఓ చంద్రమౌళి తన సొంత నిధులతో కార్యాలయ నిర్మాణాన్ని పూర్తి చేసి వాడుకలోకి తెచ్చాడు. వారం రోజుల క్రితం ప్రకృతి వైపరిత్యం మూలంగా బోయకొండ గంగమ్మ ఆలయ పరిపాలనా భవనంలో విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ మూలంగా విలువైన వస్తువులతోపాటు అమ్మవారి నిలువెత్తు ఛాయాచిత్రం కాలి బూడిదైంది. దీంతో మనస్థాపానికి చెందిన ఇఓ చంద్రమౌళి ఆలయ నిధులతో కాకుండా సొంతంగా పునర్నిర్మిస్తానని హామీ ఇచ్చాడు. చెప్పిందే తడువుగా దాదాపు రూ. 3లక్షలతో కార్యాలయంలో మరమ్మత్తులు పూర్తి చేయించాడు. విలువైన ఎలక్ట్రానిక్ వస్తువులు, కంప్యూటర్లు వంటివి యధావిదిగా కొనసాగేలా చర్యలు తీసుకొన్నాడు. ఈమేరకు వేద పండితుల ఆధ్వర్యంలో సంప్రోక్షణ, శుద్ధి, పుణ్యావహచనం నిర్వహించి ప్రవేశం గావించారు. కష్టకాలంలో తనకు సహకరించిన వారందరికీ ఇఓ చంద్రమౌళి కృతజ్ఞతలు తెలిపాడు.

## గ్రామాల్లో ప్రశాంత వాతావరణం నెలకొల్పాలి : డిఎస్పీ

దొరవారిసత్రం, మే 22 ప్రభాతవార్త;



గ్రామాల్లో ప్రశాంత వాతావరణం నెలకొనే విధంగా అందరు సహకరించాలని నాయుడుపేట డిఎస్పీ శ్రీనివాసులురెడ్డి కోరారు. ఆయన బుద వారం రాత్రి దొరవారిసత్రం మండలం లోని శింగనాల్తూరు గ్రామంలో పర్యటించారు. ఈసందర్భంగా నాయుడుపేట డిఎస్పీ శ్రీనివాసులురెడ్డి మాట్లడుతూ జూన్ 4న సార్వత్రిక ఎన్నికలు ఫలితాలు వెలువడనుండటంతో గ్రామా ల్లో ప్రజలు ఘర్షణలు పడకుండా అందరు కలిసి ఉండాలన్నారు. శింగనాల్తూరు గ్రామంలో వైకాపా, టిడిపి నాయకులకు ఎన్నికల ఫలితాలపై పలుసూచనలు, సలహాలు తెలియజేశారు. గ్రామాల్లో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా సమస్యాత్మక గ్రామాల్లో పర్యటించి ముందస్తు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఆయన వెంట ఎస్సై జె తిరుమలరావు, పోలీసు సిబ్బంది ఉన్నారు.

## దుర్గంధభరితం మటన్ మార్కెట్!

వెంకటగిరి, మే 22 ప్రభాతవార్త:

వెంకటగిరి మున్సిపాలిటిలో ఉన్న మటన్ మార్కెట్ మరింత దయనీయం మారింది. ప్రజలు లోపలకి వెళ్ళి మటన్, చేపలు కోనుగోలు చేయలేని దుస్థితిలో దుర్గంధ వాసనలు వేదజల్లడంతో లోపలకి వేళ్ళలంటే ముక్కులు మూసుకోవాల్సిందే. అంతే కాకుండా మటన్ మార్కెట్ మటన్ విక్రయించుకోనేందు గదులు ఉన్న కొందరు వ్యాపారస్తులు కురాగాలు మార్కెట్‌లో మాంసం విక్రయించడంతో మహిళలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఆదివారం అయితే అధికం జన సంచారం ఉండటం వల్ల మటన్ మార్కెట్ లో నడిచి వేళ్ళేందుకు కూడా అవస్థలు తప్పడం లేదని స్దానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి సంవత్సరం మాంసం మార్కెట్ వేలం 3 లక్షల రూపాయులు నుంచి 4.50 లక్షల వరకు మార్కెట్ వేలం పాటను మున్సిపాటి వేస్తున్నా, మాంసం మార్కెట్‌లో కనీస వసతులైన, మంచి నీళ్ళు సౌకర్యం కల్పించక పోవడం విధూరంగా వుంది. వెంకటగిరి మున్సిపాలిటిలో ఉన్న మాంసం మార్కెట్‌ను పరిశీలించి తక్షణ చర్యలు తీసుకోవాలని వ్యాపారస్తులు కోతరున్నారు.

వార్త VAARTHA CLASSIFIEDS CLASSIFIEDS వార్త VAARTHA CLASSIFIEDS

RETAIL

★ Experience the Fragrance of fortune and bring abundance wealth with Lakshmi Kubera Incense Powder. Ph. 9994037121 (Ro.No.7752)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

## ఘనంగా బొజ్జల సుధీర్‌రెడ్డి జన్మదిన వేడుకలు

-వాడవాడలా అన్నదానాలు

శ్రీకాళహస్తి, మే 22 ప్రభాతవార్త



నియోజకవర్గ టిడిపి, జనసేన, ఉమ్మడి ఎంఎల్‌ఏ అభ్యర్థి బొజ్జలవెంకటసుధీర్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా బిపి అగ్రహారం మలుపు వద్ద టర్నింగ్ కూడలి బిసి నాయకులు పోలూరు శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా పోలూరుశ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి చెందాలంటే బొజ్జలకుటుంబానికే సాధ్యమన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్.అమీర్‌మేస్త్రీ, పి.మధురెడ్డి, బి.రూకేష్, ఎస్‌కె.షఫి, మునిరాజయాదవ్, రామయ్య, గోపాల్, యశ్వంత్, సోహెల్ మహబూబ్‌ఖాన్, రేవంత్, బాలయ్య, రాష్ట్ర కార్యదర్శి దశరధాచారి, తిరుపతి పార్లమెంటు కోశాధికారి కంఠా రమేష్, షాకిరాలీ, బిజెప్రసాద్, రాజేందర్, సుబ్బయాదవ్, శివ, ఖాదర్‌బాషా, మధుసూధన్, ఖలీల్, కరీంబాయ్, ఎస్‌కె.షఫి, అస్మత్, రవి, మునెయ్య పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## సుధీర్‌రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు

తొట్టంబేడు, మే 22 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇన్‌ఛార్జి, తెలుగుదేశంపార్టీ ఎంఎల్‌ఏ అభ్యర్థి బొజ్జలవెంకటసుధీర్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా తొట్టంబేడు మండల తాటిపర్తి తెలుగుదేశంపార్టీ నాయకుడు ఎంపిటిసి శోభన్‌నాయుడు, నవీన్‌నాయుడు, బాలజీనాయుడులు ఆయన్ను మర్యాదపూర్వకంగా కలసి దుశ్శాలువతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.



## తెదేపా నాయకులు ఆధ్వర్యంలో అన్నదానం

శ్రీకాళహస్తి, మే 22 ప్రభాతవార్త



శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇన్ ఛార్జి, తెలుగుదేశంపార్టీ ఎం ఎల్ఏ అభ్యర్థి బొజ్జలవెంకట సుధీ ర్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా చెన్నైరోడ్డులోని షిరిడిసాయి మం దిరంలో జూనియర్ ఎన్టీఆర్ అభి మాని, మరియు పట్టణ తెలుగు యువత ఉపాధ్యక్షులు వంకాయల సిద్దులయ్య ఆధ్వర్యంలో సుధీర్‌రెడ్డి పేరుపై 101కొబ్బరికాయలు కొట్టి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి గుమ్మడిపూడి దశరధాచారి, గుర్రప్పశెట్టి, కంటా రమేష్, మునిరాజానాయుడు, సుబ్బయ్య, బిజె ప్రసాద్, డిల్లీబాబు ఖాదర్‌బాషా, పేటబాలాజీరెడ్డి బీమాల మునికృష్ణ, కాసరం రమేష్, వజ్రంకిషోర్, గంగలపూడి హరి, సనత్ ప్రకాష్, రాకేష్, వివేక్, వంశీ, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తి ఆలయంలో ముగిసిన చిన్నకొట్టాయ్ ఉత్సవాలు

-పురవీధుల్లో స్వామిఅమ్మవార్ల దర్శనం

శ్రీకాళహస్తి మే 22 ప్రభాతవార్త



శ్రీ కాళ హ స్తీ శ్వ రా ల య ం లో నిర్వహిస్తున్న చిన్న కోటాయ్ ఉత్స వాలు బుధవారంతో ముగిసాయి. ఈ సందర్భంగా స్వామి అమ్మవార్లను అలంకారమండపంలో చక్కగా ముస్తాబు చేసారు. అలంకరించారు. స్వామి అమ్మవార్ల ఉత్స వర్లను ఆలయంలో ప్రదర్శన జరిపారు. తరువాత పొగడ చెట్టుకింద ఏర్పాటు చేసిన వట్టివేళ్ళ గదిలో సోమాస్కందమూర్తి, జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారి ఉత్స వర్లను ఏర్పాటు చేసి షోడశాభిషేకాలు నిర్వహించారు. ఆర్చకులు సారధ్యంలో పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ ఉత్స వాలకు భక్తుల నుంచి విశేష స్పందన వచ్చింది. ఈ పూజల్లో ఆలయధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఇఓ ఎస్‌వినాగేశ్వరరావు, డిఎస్పీ ఉమామహేశ్వరరెడ్డి, ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ తదితరులుపాల్గొన్నారు.

## పులివర్తినానిని పరామర్శించిన గురవారెడ్డి

శ్రీకాళహస్తి, మే 22 ప్రభాతవార్త

చంద్రగిరి నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఎంఎల్‌ఏ అభ్యర్థి పులివర్తినాని తిరుపతి లోని పద్మావతి విశ్వవిద్యాల యంలో ఉన్న స్ట్రాంగ్ రూంల పరిశీలనకు వెళ్ళిన సందర్భంగా ఆయనపై వైసిపి అల్లరి మూకలు దాడిచేయడం అందరికీ తెలిసిందే అనేపద్యంలో తీవ్రంగా గాయపడి చికిత్స తీసుకుని ఇంటికి చేరుకున్న ఆయన్ను తెలుగుదేశంపార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధిరెడ్డివారిగురవారెడ్డి ఆయన నివాసానికి చేరుకుని పరామర్శించారు. ఈసందర్భంగా గురవారెడ్డి మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వానికి త్వరలోనే ప్రజలు చరమగీతం పాడుతారన్నారు.



## ముంచుకొస్తున్న ఖరీఫ్...

రుణాల కోసం రైతులు ఎదురుచూపులు

వెంకటగిరి, మే 22 ప్రభాతవార్త:



ఖరీఫ్ సీజన్ ముంచుకొస్తోంది, అన్నదాతలు అరకలతో పోలం దున్నుతున్నారు. అయినా ప్రభుత్వం నుంచి అందే సాయంపై అనుమానాలు తలెత్తుతున్నాయి. వెంకటగిరి నియోజకవర్గంలోని మండలాల్లోతో పాటు తిరుపతి జిల్లాలోనే కూడా ఇదే పరిస్థితి నెలకొని ఉందని అన్నదాతలు ఆవేదనలు వ్యక్తం చేస్తున్నారు. గత సీజన్‌లో ప్రకృతి వైపరీత్యం ఒకపక్క, అందని రుణాలు మరో పక్క, కరువుతో కౌలు రైతుల పరిస్థితి దయనీయంగా ముగిసింది. కౌలు రైతులను గుర్తించి వారికి రుణాలు అందిస్తామని ప్రగల్భాలు పలికిన ప్రభుత్వం ప్రచార ఆర్భాటాలు చేసిందే తప్ప ఆచరణలో మాత్రం శూన్యమైంది. దీంతో కౌలు రైతులు అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి నిలువున మునిగిపోయారు. ప్రతి ఏడాది మే నెలలో అధికారులు కౌలు రైతులను గుర్తించాల్సి ఉంటుంది. అనంతరం కౌలు రైతులకు రుణ అర్హత కార్డులు అందించాల్సి ఉంటుంది. ఈ ఏడాది మే నెల పూర్తి కొస్తున్నా, అధికారుల నుండి ఏలాంటి రుణ సమాచారం అందడం లేదు. గత ఏడాది ఎలాంటి రుణం పొందక అప్పులుపాలైన రైతులు ఈ సీజన్‌లోనైనా అప్పులు తీర్చాలనే ఆశతో ఉన్న రైతులకు ఈ ఏడాది కూడా ప్రభుత్వం నుంచి ఎలాంటి సాయం అందదేమానన్న ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైన అధికారులు స్పందించి కౌలు రైతులకు రుణాలు అందించి అదుకోవాలని కోరుతున్నారు.

## సింహవాహనంపై స్వామివారి దర్శనం

శ్రీకాళహస్తిరూరల్, మే 22 ప్రభాతవార్త



శ్రీకాళహస్తి మండలం ఊరందూరు గ్రామంలో వెలసిన శ్రీదేవి, భూదేవి సమేత చెన్న కేశవ స్వామి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్స వాల్లో భాగంగా బుధవారం ఉదయం స్వామి అమ్మవార్లు సూర్యప్రభ వాహనంలో భక్తులకు దర్శనం భావం కల్పించారు. ఇక సాయంత్రం స్వామి అమ్మవార్లను చక్కగా అలంకార మండపంలో ముస్తాబు చేసారు. సింహవాహనంలో ప్రతిష్టించి మేళ తాళాలు, మంగళ వాయిద్యాలతో గ్రామోత్స వం నిర్వహించారు. ఉభయదారుడు పాగాలి మల్లిఖార్జునరెడ్డి, పుల్లూరుశ్రీనివాసులురెడ్డి కుటుంబసభ్యులు వెంటరాగా చిన్న ఆలయాల ఇన్‌చార్జి లక్ష్మయ్య, దుర్గాప్రసాద్‌ల పర్యవేక్షణలో ఉత్స వం కన్నుల పండువగా సాగింది.

## ఘనంగా శ్రీ గంగమ్మకు పూజలు

రేణిగుంట, మే 22 ప్రభాతవార్త:



టీడీపీ ఉమ్మడి అభ్యర్థి బొజ్జల సుధీర్‌రెడ్డి పుట్టిన రోజు పురస్కరించుకుని బుధవారం రేణిగుంట శ్రీశ్రీశ్రీ గంగమ్మ గుడిలో టీడీపీ యువనేత ఎంజీ రెడ్డి ఆధ్వర్యంలో విశేష పూజలు నిర్వహించారు. జూలై 4న ఎన్నికల ఫలితాల్లో సుధీర్‌రెడ్డి అఖండ మెజారిటీతో గెలిచి తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాలని గంగమ్మకు మొక్కుకున్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జ్యోతి నారాయణ, గంగమ్మ దేవాలయం చైర్మన్ సోలా మల్లికార్జున్‌రెడ్డి, సాగర్, పవన్, కిషోర్, అమరనాథరెడ్డి, గుత్తివారిపల్లి ఢిల్లీరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలకు సానుకూల దృక్పథం అలవరచడం తల్లిదండ్రుల బాధ్యత

- రమేష్‌రెడ్డి

రేణిగుంట, మే 22 ప్రభాతవార్త:



పిల్లలు మంచి ప్రతిభావంతులు, విద్యావంతులు ఎదగాలంటే తల్లిదండ్రులు పిల్లలను సానుకూల పద్ధతులను వివరిస్తూ పెంచాలని రాస్ ప్రాజెక్టు ఆఫీసర్ రమేష్‌రెడ్డి అన్నారు. రేణిగుంట మండలం కరకంబాడి పంచాయతీ ఇందిరానగర్ రాస్ కార్యాలయంలో బుధవారం రాస్ సంస్థ చైల్డ్ ఫండ్ ఆర్థిక సహాయంతో రాస్ దత్తత 40 గ్రామాల పిల్లలకు వారి తల్లిదండ్రులకు పాజిటివ్ పేరెంటింగ్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు ఆఫీసర్ రమేష్‌రెడ్డి, రిసోర్స్ పర్సన్ శ్రీవత్స వపిల్లల పట్ల తల్లిదండ్రుల పెంపక ప్రభావాన్ని వివరించారు. తప్పని సరిగా తల్లిదండ్రులు పిల్లల పెంపకం పట్ల శ్రద్ధ తీసుకుని వారికి మంచి విషయాలను తెలియజేయాలన్నారు. వారి హృదయాల్లో సానుకూల భావాలు ఏర్పడేందుకు అనేక ఉదాహరణలతోకూడిన కథలను చెప్పాలన్నారు. మూర్ఖులైన రాజకుమారులను ప్రతిభావంతులుగా తయారుచేసిన పంచతంత్ర కథలు ఇందుకు ఉదాహరణ అన్నారు. కార్యక్రమంలో కో-ఆర్డినేటర్ భారతి, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పోలింగ్ శాతం పెరగడం పైనే ఆశలు

విజయపురం, మే 22 ప్రభాతవార్త:

మండలంలో నిర్వహించిన సార్వత్రిక ఎన్నికల్లో మొత్తం 29 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. 20 కేంద్రాల్లో పోలింగ్ 90 శాతం దాటడంతో ఎవరివారు అంచనాలు వేసుకుంటున్నారు. మండలంలో మొత్తం 22.265 ఓట్లు ఉండగా 20,164 ఓట్లు పోలవ్వడంతో 90.5శాతం నామోదైంది. మహిళల ఓట్లు, యువకులు ఓట్లు, పింఛన్ దారుల ఓట్లు మాకు పడిందని టీడీపీ వారు అంచనాలు వేసుకుని మెజారిటీ మాకే అంటూ లెక్కలు వేసుకుంటున్నారు. రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి, ప్రభుత్వ సంక్షేమ పథకాల వలన ఓట్లు మాకు పడిందని వైసీపీ వారు అంచనా వేసుకుని మెజారిటీ మాకు అంటూ లెక్కలు వేసుకుంటున్నారు. ఇద్దరు కంటే ఎక్కువ మంది గుమి కూడినా ఎన్నికల మాటే వినిపిస్తోంది. మండలంలోని ఇళ్ళత్తూరు హెచ్‌డబ్ల్యు, ఆలపాక కండ్రిగ పోలింగ్ కేంద్రంలో పోలింగ్ 95 శాతానికి పైగా నమోదు కావడం విశేషం.

## టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధికి సన్మానం

ఏర్పేడు, మే22,ప్రభాతవార్త;

రాష్ట్ర అధికార ప్రతినిధిగా ఇటీవల నియమితులైన రెడ్డివారి గురవారెడ్డిని బుధవారం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు నైనారు పొన్నారావు ఆధ్వర్యంలో మండల టిడిపి పార్టీ నాయకులు బండారుపల్లి గ్రామంలో ఆయన స్వగృహంలో ఆయనకు దుశ్శాలువలు కప్పి పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా గురవారెడ్డి మాట్లాడుతూ ఇంతటి భాధ్యతను అప్పగించిన నాయకుల నమ్మకాన్ని వమ్ముచేయకుండా పార్టీ సిద్దాంతాల ప్రకారం నడుచుకుంటూ పార్టీ అభివృద్ధికి కృషి చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో చంద్రశేఖర్‌నాయుడు, నాగేశ్వరరావు, శివారెడ్డి, కృష్ణవేణి, గుణయాదవ్, రాచేటి సుబ్రమణ్యం, నిరంజన్, రాఘవేంద్ర, బి. రమణయ్య, రమణ, ధర్మారెడ్డి, గోల్డ్‌మెన్ నాయుడు, నవీన్, సుబ్బరామిరెడ్డి, మునిరత్నం నాయుడు, సుబ్బు, అమర్నాథ్, తదితర టిడిపినాయకులు పాల్గొన్నారు.



## పాపానాయుడుపేటలో బొజ్జల సుధీర్‌రెడ్డి జన్మదిన వేడుకలు

ఏర్పేడు, మే22, ప్రభాతవార్త;



మండలంలోని పాపానా యుడుపేటలో శ్రీకాళహస్తి నాయోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల సుధీర్‌రెడ్డి జన్మదిన వేడు కలను టిడిపి నాయకులు అర్జున్‌బాబు ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ కా ర్యక్ర ్మం లో టిడిపి సీనియర్ నేతలు ముత్తప్ప మొదలి, ఉమా, మురుగన్, సీతాపతి అచ్చారి, రిటైర్డ్ హెచ్‌ఎం కృష్ణయ్య, కృష్ణప్పమొదలి, సూర్యప్రకాష్, రవికుమార్, రోశయ్య, జాఫర్, తంబా శ్రీనా, సురకాని శ్రీనా, ఏలుమలై, బుల్లెబ్బ, శివ, సుబ్రమణ్యం, వరదయ్య, గంధపల్లి మురుగన్ తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతిలో చేనేత వస్త్ర ప్రదర్శన ప్రారంభం

తిరుపతి విద్య, మే 22, ప్రభాతవవార్త

భారతదేశ సంస్కృతిలో అంతర్భాగమైన చేనేత వస్త్రాలకు ప్రపంచ వ్యాప్తంగా ఎంతో ప్రాధ్యానత ఉండేది. భారతజాతి గర్వించదగిన కళారూపాలు నాటి ప్రభువుల ఆదరణ, ప్రోత్సా హంతో గొప్పగా విరాజిల్లి నేటి, నవీన జీవన స్రవంతిలో ప్రజలకు అందుబాటులోకి రాక ప్రజాదారణ కోల్పోవుచున్నారు. ఇటువంటి కళాకారులకు ప్రోత్సా హన్ని అందించి కనుమరుగవుతున్న హస్త కళారూపాలను ప్రజలకు అందుబాటులోకి తెచ్చి కళాకారులకు జీవనోపాధి కల్పించడం వారి సంక్షేమం కోసం కృషి చేసే ప్రయత్నంలో భాగంగా హైదరాబాద్ ప్రధాన కేంద్రంగా ప్రారంభించబడింది అది జీవనజ్యోతి రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. స్థానిక ఎయిర్ బైపాస్ రోడ్డు, డి మార్ట్ ఎదురుగా తిరుపతి నందు గేట్ కళాశాల చైర్మన్ తమ్మినేని వెంకటేశ్వర్లు చేతులు మీదుగా ప్రారంభించారు. ఈ క్రాఫ్ట్ బజార్‌లో సుమారు 40కి పైగా స్టాల్స్ ప్రజాదరణ పొందుతుందని క్రాఫ్ట్ బజార్ నిర్వాహకులు తమ్మినేని వెంకటేశ్వర్లు అన్నారు. ఇంకా ఈ క్రాఫ్ట్ బజార్ నేటి నుండి జూన్ 25 వరకు ఉంటుందని తిరుపతి ప్రజలు ఈ అద్భుత అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని అన్నారు.

## శ్రీకాళహస్తీశ్వరాలయంలో లక్ష్మీనరసింహస్వామి జయంతి వేడుకలు

శ్రీకాళహస్తి, మే 22 ప్రభాతవార్త



దక్షిణకైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో రోజూ ధార్మిక కార్యక్రమాలే. ఈ నేపధ్యంలో బుధవారం ఆలయానికి సమీపంలోని భక్తకన్నప్ప కొండపై వెలసిన లక్ష్మీనరసింహస్వామి జయంతి వేడుకలను చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు సారధ్యంలో నిర్వహించారు. శ్రీనివాసులు చైర్మెన్‌గా బాధ్యతలు చేపట్టిన తరువాత వివిధ రకాల సేవలకు ప్రాధాన్యత ఇస్తూ భక్తుల్లో ఆలయానికి సంబంధించిన భక్తి భావాన్ని పెంపొందింపజేస్తున్నారు. ఈ నేపధ్యంలో మొదటి సారి శ్రీకాళహస్తీశ్వరాలయం సారధ్యంలో లక్ష్మీనరసింహస్వామి జయంతి వేడుకలను నిర్వహించారు. స్థానిక భక్తులతో పాటు దూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు కూడా ఇందులో భాగస్వాములు చేసారు. కొండపై వెలసిన లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఆలయ పౌరోహితులు అర్ధగిరి స్వామి సారధ్యంలో కలశ స్థాపన ఏర్పాటు చేసారు. తరువాత హోమాలు జరిపారు. వేదమంత్రాలను పఠిస్తూ నరసింహస్వామికి పాలు, పెరుగు, చందనం, నారికేళ్ళ జలాలతో ప్రత్యేకాభిషేకాలు నిర్వహించారు. తరువాత ప్రత్యేకాలంకారం జరిపి ధూప, దీప నైవేద్యాలు అందించారు. ఏర్పాట్లను సూపరింటెండెంట్ నాగభూషణం, టెంపుల్ ఇన్స్ పెక్టర్ హరియాదవ్, దేవస్థానం ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్, వేదపండితులు అర్ధగిరి, ఆధ్యాత్మిక వేత్త పోలస్వామి స్వర్ణమూర్తి దంపతులు, దేవస్థాన అధికారులు ఎఈ వేణుగోపాల్‌రెడ్డి, వర్క్ ఇన్‌స్పెక్టర్ సూర్యప్రతాప్, దేవస్థానం సిబ్బంది చైర్మన్ సిసి సుదర్శన్‌రెడ్డి, పరిచారకులు గోవిందశర్మ, చందుశర్మ, రాకేష్‌శర్మ తదితరులు హాజరయ్యారు.

# తిరుపతి డివిజన్

## స్విమ్స్ ఎండోక్రైనాలజీ విభాగం అసోసియేట్ ప్రొ. గాయత్రికి ఫెలోషిప్ అవార్డు

తిరుపతి హెల్త్, మే 22, ప్రభాతవార్త



స్విమ్స్ డిపార్ట్మెంట్ ఆఫ్ ఎండోక్రైనాలజి అసోసియేట్ ప్రొ.డా. గాయత్రి అమెరికన్ అసోసియేషన్ ఆఫ్ క్లినికల్ ఎండోక్రినాలజి ప్రతిష్టాత్మకమైన ఫెలోషిప్ అకాడమిక్ మెడికల్ సూప రింటెండెంట్ డా. రామ్ తెలియజేసారు. డిపార్టిమెంట్ ఆఫ్ ఎండోక్రైనాలజీ అసోసియేట్ ప్రొ.డా.గాయత్రి మాట్లాడుతూ తాను మే 11వ తేది 2024, యుఎస్ఎ, లూసియానాలోని న్యూఓర్లీన్స్ నందు జరిగిన అమెరికన్ అసోసియేషన్ ఆఫ్ క్లినిక్ ఎండోక్రైనాలజిస్ట్స్ వార్షిక సదస్సులో పాల్గొని తాను అమెరికన్ అసోసియేషన్ ఆఫ్ క్లినికల్ ఎండోక్రైనాలజిస్ట్స్ ఫెలోషిప్‌ను అందుకున్నట్లు తెలియజేసారు. అవార్డు అందుకున్న డా. గాయత్రి స్విమ్స్ సంచాలకులు, ఉపకులపతి డా.ఆర్‌వి కుమార్‌ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అవార్డు అందుకున్న డా.గాయత్రి ఉద్దేశించి ఈ అవార్డును అందుకున్న ముగ్గురు భారతీయులలో స్విమ్స్ నుండి ఎండోక్రైనాలజి విభాగపు అసోసియేట్ ప్రొ. డా. గాయత్రి ఉండటం అభినందనీయమని ఇలాంటి అవార్డులను ఎన్నో అవార్డులను అందుకోవాలని తెలియజేసారు. డైరెక్టర్ చాంబర్ నందు డిపార్ట్మెంట్ ఆఫ్ ఎండోక్రైనాలజి విభాగాధిపతి డా.అలోక్ నచన్, వైద్య బృందం అభినందించారు.

## మాడవీధుల్లో ఊరేగిన శ్రీ కామాక్షిదేవి శ్రీ సదాశివేశ్వర స్వామి

పుత్తూరురూరల్, మే 22 ప్రభాతవార్త:



పుత్తూరు పట్టణంలోని కార్వేటినగరం రోడ్డులో వెలసిన శ్రీ కామాక్షి సమేత శ్రీ సదాశివేశ్వర స్వామి ఆలయంలో బుద్ధ పౌర్ణమి సందర్భంగా స్వామి, అమ్మవార్లను నూతనంగా ఏర్పాటు చేసి మాడవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. ఆలయంలోని మూల ఉత్సవ విగ్రహాలకు అభిషేకాలు, అలంకరణలు చేసి పరివార దేవతలకు కూడా అభిషేకాలు, అలంకరణలు చేశారు. రాత్రి మంగళవాయిద్యాల నడుమ వివిధ పుష్పాలతో అలంకరించి స్వామి, అమ్మవార్లను మాడవీధుల్లో ఊరేగించారు. భక్తులు మంగళహారతులు ఇచ్చి మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కొడగంటి రమేష్‌బాబు, ఆలయ కమిటీ సభ్యులు, ఆలయ అర్చకులు మురళీధర్ గురుకుల్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజానేత పుచ్చలపల్లి సుందరయ్య

కేవీబీ పురం, మే 22 ప్రభాతవార్త:

భారత ఉద్యమ కమ్యూనిస్టు నిర్మాత పుచ్చలపల్లి సుందరయ్య(39)వ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలో సీపీఎం నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ తరం యువకులు పుచ్చలపల్లి సుందరయ్య అడుగుజాడల్లో నడిచి దేశ అభివృద్ధికి పాటు పడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి నాగలాపురం నాగరాజు, సభ్యులు కన్నెమ్మ, దేవమ్మ, నాగయ్య, మారియమ్మ, లక్ష్మయ్య, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## చట్టాన్ని అతిక్రమిస్తే క్రిమినల్ కేసులు తప్పవు

సిఐ రామయ్య

చంద్రగిరి, మే 22 ప్రభాతవార్త:



చట్టాన్ని అతిక్రమిస్తే క్రిమినల్ కేసులు తప్పవని సిఐ రామయ్య హెచ్చరించారు. తిరుపతి జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు బుధవారం రామిరెడ్డిపల్లి పంచాయతీ కూచివారిపల్లిలో, ఏ.రంగంపేట పంచాయతీలలో కేంద్ర సాయుధ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో శాంతి భద్రతల పరిరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించినా, హింసాత్మక ఘటనలకు పాల్పడినా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. పోలింగ్ రోజున ఘర్షణలతో అట్టుడికిన కూచివారిపల్లిలో ప్రజలను సంయమనం పాటించాలనీ కోరారు. రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయవద్దని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐఎస్‌ఎఫ్ శంకర ప్రసాద్, ఎస్‌ఐలు అనిత, ఈశ్వరయ్య, సాయుధ బలగాలు పాల్గొన్నారు.

## ఈసారి మోడి ప్రధాని కాలేదు

వైకాపా పై వ్యతిరేకత ఈ ఎన్నికల్లో స్పష్టంగా కనిపించింది

తిరుపతి కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి చింతా మోహన్

తిరుపతి హెల్త్, మే 22, ప్రభాతవార్త



రానున్నది ప్రాంతీయ పార్టీల పాలన అని దీంతో ఈసారి బిజెపి ప్రతిపక్ష స్థానంలో నిలుస్తుందని, మోడీకి ఈ సారి ప్రధాని అయ్యే అవకాశాలు లేవని, మాజీ కాంగ్రెస్ మంత్రి, ప్రస్తుత తిరుపతి కాంగ్రెస్ అభ్యర్థి చింతామోహన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తిరుపతి ప్రెస్ క్లబ్‌లో బుధవారం మీడియా ముందు కాంగ్రెస్ నాయకులు యార్లపల్లి గోపి తదితరులతో కలిసి చింతా మోహన్ సంచలన వ్యాఖ్యాలు చేశారు. తిరుపతి ప్రెస్ క్లబ్ బుధవారం మీడియా ముందు కాంగ్రెస్ నాయకులు యార్లపల్లి గోపి తదితరులతో కలిసి చింతా మోహన్ మాట్లాడుతూ జరిగిన ఎన్నికల్లో వైకాపాపై వ్యతిరేకత స్పష్టంగా కనబడిందన్నారు. ఈ సారి వందల కోట్లు, ఓట్ల కోసం ఓటర్లకు పంచారని ఆరోపించారు. పవిత్ర పుణ్యక్షేత్రంలో పబ్లిక్‌గా పంచుతున్నా పోలీస్ వ్యవస్థ మౌనవయించిందన్నారు. దేశం మొత్తం మీద మిగతా ప్రధాన పార్టీలు పంచిన దాంతో పోలిస్తే తమ కాంగ్రెస్ పార్టీ ఐదు శాతం కూడా ఓట్ల కోసం డబ్బులు పంచలేదని తెలియజేసారు. కాంగ్రెస్ పార్టీకి మంచి భవిష్యత్తు రానున్నదని ఆశాభావం వ్యక్తం చేశారు.

## వాకర్స్‌కు మజ్జిగ పంపిణీ

తిరుపతి హెల్త్, మే 22, ప్రభాతవార్త



బాబు జగ్జీవన్ రామ్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఉదయగిరి రఘు ఆధ్వర్యంలో వాకర్స్‌కు మజ్జిగ పంపిణీ కార్యక్రమం మూడవ రోజు దిగ్విజయంగా నిర్వహించారు. మజ్జిగ దాతగా రిటైర్డ్ సెంట్రల్ ఎక్సైజ్ అధికారి దేవరాజు వితరణ చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వాకర్స్ ఇంటర్నేషనల్ మాజీ గవర్నర్ ఆర్కాట్ కృష్ణ ప్రసాద్ విచ్చేసారు. కార్యక్రమంలో వాకర్స్ ఇంటర్నేషనల్ మాజీ గవర్నర్ ఆర్కాట్ ఆర్కాట్ కృష్ణప్రసాద్, బాబు జగ్జీవన్ రామ్ పార్క్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఉదయగిరి రఘు, దేవరాజు, పి. జయరాం, లీలా కృష్ణమ నాయకుడు, రవి చంద్ర, చెంగల్రాయులు, మునిబాబు, రెడ్డయ్య, వేణు రాయల్, దయాకర్ తదితర వాకర్స్ పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాన్ని పరామర్శించిన గాలి భానుప్రకాష్

వడమాలపేట, మే 22 ప్రభాతవార్త:

వడమాలపేట మండలం శ్రీ బొమ్మరాజపురం గ్రామంలోని ఆర్‌ఎంపీ డాక్టర్ బాబు కుటుంబ సభ్యులను నగరి ఎమ్మెల్యే అభ్యర్థి గాలి భానుప్రకాష్ బుధవారం పరామర్శించారు. బాబు ముగ్గురు కుమార్తెలు ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందారు. శ్రీ బొమ్మరాజపురం గ్రామానికి చేరుకున్న భానుప్రకాష్ బాబు ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ముగ్గురు పిల్లలను పోగొట్టుకోవడం దురదృష్టకరమని, తీర్చలేని లోటని టీడీపీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. పరామర్శించిన వారిలో వడమాలపేట జడ్పీటీసీ మురళీధర్‌రెడ్డి, నాయకులు ధనంజయనాయుడు, పెద్దబ్బరాజు, సుబ్రహ్మణ్యం యాదవ్, మునీంద్ర, సుకుమార్ తదితరులు ఉన్నారు.



## దోషదూషనాశ వినాశనా...నాగభూషణా...!

**-హంసపై ఊరేగిన పరమశివుడు**



చౌడేపల్లి, మే 22 ప్రభాతవార్త : స్థానిక మృత్యుంజయేశ్వరస్వామి ఆలయంలో జరగుతున్న బ్రహ్మోత్స వాల్లో భాగంగా గురువారం శ్రీ ప్రసన్న పార్వతీ సమేత మృత్యుంజయేశ్వరుడు హంసవాహనంపై ఊరేగాడు. ఆలయ ప్రధానార్చకుడు రాజశేఖర్‌దీక్షితులు, వేదపండితుల ఆధ్వర్యంలో స్వామివారి విశేషాభిషేకం, అలంకరణగావించారు. ధ్వజాఅవరోహణము అనంతరం ఉత్స వ విగ్రహాలను హంసపై వుంచి పట్టణంలో ఊరేగింపు నిర్వహించారు. బ్రాహ్మణ కులస్థులు వాహనానికి ఉభయదారులుగా వ్యవహరించారు. బ్రహ్మోత్స వాల సందర్భంగా ఆలయాన్ని విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు.

## అవాంఛనీయ సంఘటనలు లేకుండా చూడాలి

**-జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు**

తొట్టంబేడు, మే 22 ప్రభాతవార్త : వచ్చేనెల సార్వత్రిక ఎన్నికలకు సంబందించి శ్రీకాళహస్తి నియోజక వర్గంలోను, పట్టణంలోను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు అధికారులు వ్యవహరించాలని తిరుపతి జిల్లా ఎస్పి వి.హర్షవర్ధన్‌రాజు పోలీసు అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన డిఎస్పీ కార్యాలయానికి చేరుకుని రికార్డులను పరిశీలించారు. ఎన్నికల్లో ఎన్నికేసులు నమోదు చేశారో డిఎస్పీ ఉమామహేశ్వరరెడ్డిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎస్పీ హర్షవర్ధన్‌రాజు మాట్లాడుతూ తిరుపతి జిల్లాలో 22కేసులు నమోదు చేశామని ఇందులో 174మందిని ముద్దాయిలనరరు గుర్తించామని పోలింగ్‌రోజు 80మందిని అదుపులోకి తీసుకున్నామని 14మందిని రిమాండ్‌కు పంపామన్నారు. మరో 103 మందికి నోటీసులు జారీచేశామన్నారు. మరో 81మందికి 41ఏ నోటీసులు జారీచేశామన్నారు. వీరు పరారీలో ఉన్నారని వీరి కోసం తిరుపతి, చంద్రగిరి ప్రాంతాల్లో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశామని ఎస్పీ వివరించారు. రౌడీషీటర్లను అందరినీ ఎన్నికలకు ముందే బైండోవర్ చేశామని, మరి కొంతమందిని కౌంటింగ్ ప్రక్రియ పూర్తయిన తర్వాత కూడా బైండోవర్ చేస్తామని తెలిపారు. కౌంటింగ్ ప్రక్రియ జరిగే పద్మావతి యూనివర్సిటీ వద్ద మూడంచెల భద్రత ఏర్పాటు చేశామన్నారు. సిఆర్‌పిఎఫ్, ఎఆర్‌పిఎఫ్ పోలీసు బలగాలుతో పాటు యూనివర్సిటీ భవనం చుట్టు భద్రత ఉంటుందన్నారు. యూనివర్సిటీ ముందు ప్రత్యేక పోలీసు బలగాలతో పాటు, పెట్రోలింగ్ వాహనాలు, రక్షక్ వాహనాలు, బూకోల్డ్ వాహనాలుతో సిబ్బంది బందోబస్తు ఉంటుందన్నారు. ఎన్నికల్లో గెలుపు ఓటములు సహజమని భావోద్వేగాలతో ఉంటారని ఆవేశాలకు లోనై కొట్లాటలు జరగకుండా చూసుకోవాలన్నారు. పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తిలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. అల్లర్లు చేసేవారిని ముందుగానే గుర్తించి వారిని గృహనిర్బందం చేస్తామన్నారు. కౌంటింగ్ పూర్తయిన తర్వాత విజయోత్స వ ర్యాలీలు చేసేందుకు అవకాశం లేదని 144సెక్షన్ అమలులో ఉంటుందని పరిస్థితులన్నీ సక్రమంగా ఉంటేనే ర్యాలీలకు అనుమతి ఇస్తామని స్పష్టం చేశారు. అనంతరం అర్బన్, టుటౌన్, రూరల్, తొట్టంబేడు, పోలీస్‌స్టేషన్లను పరిశీలించి రికార్డులను సక్రమంగా ఉన్నాయాలేవా అని ఆరాతీశారు. కార్యక్రమంలో డిఎస్పీ ఉమామహేశ్వరరెడ్డి, సిఐలు రారాజు, అజయ్‌కుమార్, ఎస్‌ఐలు రాఘవేంద్ర, విజయభాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు

## చిత్తూరు గంగజాతర దృశ్యం



## రామాంజులరెడ్డికి ఎమ్మెల్యే చెవిరెడ్డి నివాళి



తిరుపతిరూరల్, మే 22 ప్రభాతవార్త: తిరుపతి అర్బన్ సప్తగిరికాలనీ ఉప సర్పంచ్ వసంత అశోక్‌కుమార్‌రెడ్డి తండ్రి రామాంజులరెడ్డి ఇటీవల ఆకస్మిక మృతి చెందిన విషయం తెల్సిందే. బుధవారం సప్తగిరికాలనీలో రామూంజులరెడ్డి కర్మక్రియలకు ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, తుడ చైర్మెన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిలు పాల్గొని ఘన నివాళ్ళు అర్పించారు. రామాంజులరెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళ్ళు అర్పించి, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఎన్నికల ప్రచారంలో ఉత్సాహంగా పాల్గొని, వైకాపా గెలుపు కోసం విస్రృతంగా ప్రచారం చేసిన రామాంజులరెడ్డి ఆకస్మిక మృతిపై ఎమ్మెల్యే చెవిరెడ్డి విచారం వ్యక్తం చేసారు. అశోక్‌రెడ్డికి మనోధైర్యంతో ఉండాలని సూచించారు. రామాంజులరెడ్డి కుటుంబ సభ్యులకు ఎల్లవేళల అండగా ఉంటానని ఎమ్మెల్యే చెవిరెడ్డి హామీ ఇచ్చారు.

## స్ట్రాంగ్ రూములను పరిశీలించిన దగ్గుమళ్ల





చిత్తూరురూరల్, మే 22 ప్రభాతవార్త: చిత్తూరుపట్టణం, ఎస్వీసెట్‌లో భద్రపరచిన ఈవిఎంలను బుధవారం చిత్తూరు టిడిపి ఎంపి అభ్యర్థి దగ్గుమళ్ల ప్రసాదరావు పరిశీలించారు. స్ట్రాంగ్ రూముల వద్ద మూడంచెల భద్రత, పోలీసుల విధి నిర్వహణకు సంబంధించిన అంశాలపై ఆరాతీసారు. అలాగే స్ట్రాంగ్ రూముల వద్ద ఏర్పాటుచేసిన కమాండ్ కంట్రోల్ రూమ్‌నుంచి భద్రపరచిన ఈవిఎంల దృశ్యాలను సిసి పుటేజి ద్వారా క్షుణ్ణంగా పరిశీలించారు. పోలీస్ అధికారులు స్ట్రాంగ్ రూముల వద్ద ప్రత్యేకమైన భద్రత కల్పించాలని దగ్గుమళ్ల ప్రసాదరావు కోరారు. ఈయన వెంట టిడిపి నాయకులు కోదండయాదవ్, మోహన్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

**గంగమ్మను దర్శించుకున్న దగ్గుమళ్ల**

చిత్తూరు పట్టణంనందు జరుగుతున్న నడివీధి గంగమ్మ జాతరలో అమ్మవారిని చిత్తూరు టిడిపి ఎంపి అభ్యర్థి దగ్గుమళ్ల ప్రసాదరావు మాజీ ఎమ్మెల్యే సికెబాబు తనయుడు సికె సాయిక్రిష్ణరెడ్డితో కలసి దర్శించుకొన్నారు. భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలతో పాటుఆచార సంప్రదాయాలను మేళవింపు చేస్తూ గంగజాతరను ఆనవాయితీ జరుపుకోవడం భవిష్యతరాలకు దిక్సూచిగా నిలుస్తుందన్నారు. అలాగే మానవ సమాజాన్ని చల్లగా చూడాలని అమ్మవారిని ప్రార్థించినట్లు ఆయన తెలిపారు.

## సమాజ మూర్పుకు అధ్యయనమే నాంది

**సిపిఎం రాష్ట్ర నేత మిరియం వెంకటేశ్వర్లు**




తిరుపతి కార్పొరేషన్, మే 22 ప్రభాతవార్త : తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య జిల్లాల సిపిఎం నాయకు లకు, కార్యకర్తలకు ఎనిమిది రోజులు పాటు యశోద నగర్‌లోని ఎంబి భవన్‌లో నిర్వహిస్తున్న అధ్యయన క్యాంపుకు సిపిఎం జిల్లా నేత కేఎన్ఎం ప్రసాద్ రావు ప్రిన్సిపల్‌గా వ్యవహరించారు. అధ్యయన క్యాంపును ఉద్దేశించి సిపిఎం రాష్ట్ర నేత మిరియం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దేశంలో మతోన్మాద ప్రమాదాన్ని ఎదుర్కోవాలంటే పార్టీ శ్రేణుకు అధ్యయనం అవసరమని, సమాజ మార్పుకు నిత్యం పోరాడుతున్న సిపిఎం శ్రేణులు అధ్యయనాన్ని నిరంతరం చేపట్టాలన్నారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా పనిలో మార్పు రావాలని, అందుకు సైద్ధాంతిక స్థాయిని పెంచుకోవాలన్నారు. కేంద్రంలో, రాష్ట్రంలో వస్తున్న ప్రభుత్వాలు కార్పొరేటర్లకు ఊడిగం చేసేవి తప్ప, ప్రజలకు మేలు చేసేవి కావని పేర్కొన్నారు. ప్రభుత్వ విధానాలపై అధ్యయనం చేయాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందారపు మురళి, చిత్తూరు జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు, అన్నమయ్య జిల్లా నాయకులు చంద్రశేఖర్, రామాంజనేయులు పాల్గొన్నారు.

## గరుడ వాహనంపై ఊరేగిన శ్రీ వరదరాజస్వామి



కుప్పంరూరల్, మే 22 ప్రభాతవార్త : మున్సిపల్ పరిధి లక్ష్మీపురం గ్రామంలో వెలసిన శ్రీ ప్రసన్న వరదరాజస్వామి ఉత్సవాలు ఘనంగా జరుగు తున్నాయి. బుధవారం స్వామివారిని అత్యంత ప్రీతిపాత్రమైన గరుడ వాహనంపై పురవీధుల్లో ఊరేగించారు. స్వామివారిని జడ్పీచైర్మన్ శ్రీనివాసులు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమాల్లో స్థానిక నేతలు, భక్తులు పాల్గొన్నారు.

## తూపల్లె జనార్ధనకు పిహెచ్‌డి ప్రదానం



తిరుపతి, మే 22 ప్రభాతవార్త : తిరుపతి ఎస్వీ యూనివర్సిటీ భూగోళ శాస్త్ర పరిశోధక విద్యార్థి తూపల్లె జనార్ధనకు డాక్టరేట్ ప్రదానం చేసినట్లు యూనివర్సిటీ పరీక్షల విభాగం నియంత్రణాధికారి ఎం.దామ్లా నాయక్ తెలిపారు. చిత్తూరు జిల్లా మున్సిపల్ పట్టణాల మురికివాడలపై అధ్యయనం - సామాజిక, ఆర్థిక సర్వే ఆంధ్రప్రదేశ్ అనే అంశంపై డా॥ సుజాత పర్యవేక్షణలో జనార్ధన తన సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఇదివరకు ఈయన తిరుపతి కార్పోరేషన్‌లో మురికివాడలపై ప్రపంచీకరణ ప్రభావం మరియు మురికివాడ ప్రజలకు ఆర్థిక వెసులుబాటు లేకపోవడానికి గల కారణాలపై అధ్యయనం అనే అంశాలపై రెండు జర్నల్స్‌లో వ్యాసాలు ప్రచురించారు. ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ అసోసియేషన్ అధ్వర్యంలో ఎస్వీ యూనివర్సిటీ సైన్స్ కమ్యూనికేషన్‌పై నిర్వహించిన సెమినార్‌లో పాల్గొన్నారు. ఇటీవల బెంగళూరు వర్సిటీ అధ్వర్యంలో నిర్వహించిన 12వ అంతర్జాతీయ యూజిట్ సమ్మేళన ంలో డైనమిక్స్ ఇన్ అర్బన్ స్లమ్స్ తిరుపతి మున్సిపల్ కార్పోరేషన్ అనే అంశంపై పరిశోధన పత్రాన్ని సమర్పించారు. 25 ఏళ్లకు పైగా జర్నలిస్టుగా అనుభవం కలిగిన తూపల్లె జనార్ధనకు డాక్టరేట్ రావడం పట్ల పలువురు మిత్రులు, శ్రేయోభిలాషులు అభినందించారు. జనార్ధనకు డాక్టరేట్ రావడం పట్ల సిపిఐ జాతీయ కార్యదర్శి డా॥ నారాయణ, రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, హరినాథ్‌రెడ్డి, రామానాయుడు, జిల్లా కార్యదర్శి మురళి, ఎపియుడబ్ల్యుజె జిల్లా అధ్యక్ష కార్యదర్శులు డా॥ ప్రసాద్, నరేంద్ర, రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రసాద్, ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివారెడ్డి, పలువురు ప్రజా సంఘాల నాయకులు, జర్నలిస్టులు అభినందనలు తెలిపారు.

## ఘనంగా గరుడ వాహన సేవ



చిల్లకూరు, మే 22 ప్రభాతవార్త : మండల పరిధిలోని కలవకుండ గ్రామంలో కొండపై వెలసి వున్న శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో బ్రహ్మోత్స వాల్లో భాగంగా నాలుగవ రోజు లక్ష్మినరసింహస్వామి జయంతిని పురస్కరించుకుని దేవస్థానంని ప్రత్యేక అలంకరణలో తీర్చిదిద్దారు. ఉదయం సుప్రభాత సేవ నిత్య హోమాలు పూర్ణాహుతి, సహస్ర పారాయణం నిర్వహించారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం వరంగలి గ్రామానికి చెందిన ఎరటపల్లి శరణ్ కుమార్ రెడ్డి, సాయి పృథ్వి రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా గరుడు వాహన సేవ నిర్వహించారు. మంగళవాయిద్యాల నడుమ మాడవీధుల్లో ఘనంగా ఊరేగింపు నిర్వహించారు. రాత్రి భక్తుల వినోదం కోసం చెంచులక్ష్మి అమ్మవారి నాటకం, కీళ్ల గుర్రాల నిత్య ప్రదర్శన భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది. ఈ కార్యక్రమాలను ఆలయ ఈఓ శ్రీనివాసరావు, కమిటీ సభ్యులు పరిరక్షణలో నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వాతి అమ్మవారు దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి అమ్మవారు దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## వేసవి సెలవులతో....కాణిపాకంలో కొనసాగుతున్న రద్దీ



కాణిపాకం, మే 22 ప్రభాతవార్త: పాంశాలలు, విద్యాసంస్థలకు వేసవి సెలవులు రావడంతో కాణిపాకం శ్రీవరసిది వినాయకస్వామి అలయంలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. ప్రస్తుతం వేసవి సెలవులు రావడంతో బుధవారం కాణిపాకం స్వామివారి దర్శనార్థం వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్దఎత్తున తరలివచ్చారు. ఉభయ తెలుగు రాష్ట్రాల నుండే కాకుండా పొరుగు రాష్ట్రాల నుండి భక్తులు పెద్దఎత్తున తరలిరావడంతో ఆలయంలో తీవ్రస్థాయిలో రద్దీ నెలకొంది. దీనితో పాటు తిరుమల వెళ్ళే తీర్థజనం కూడా కాణిపాకం ఆలయ దర్శనానికి భారీగా తరలి రావడంతో ఉదయం నుండి ఆలయంలోని క్యూలైన్లన్ని భక్తులతో పోటెత్తింది. ఆలయంలోని క్యూలైన్లుతో పాటు క్యూకాంప్లెక్స్ పూర్తిగా నిండి పోవడంతో ఆలయం వెలుపల బారులు తీరి నిలబడ్డారు. దీనితో భక్తులు గంటల తరబడి స్వామి దర్శనం కోసం వేచి వుండాల్సిన పరిస్థితి నెలకొంది. 100 రూపాయల శీఘ్రదర్శనం, 150 రూపాయల అతిశీఘ్రదర్శనం టిక్కెట్లు తీసుకున్న భక్తులు సైతం క్యూకాంప్లెక్స్, క్యూలైన్లలో సుమారు మూడు నాలుగు గంటల వరకు వేచి వుండాల్సిన పరిస్థితి నెలకొంది. అలాగే భక్తులు వచ్చిన వివిధ రకాల వాహనాలతో కాణిపాకం పరిసరాలు, వాహన పార్కింగ్‌లు పూర్తిగా నిండిపోయాయి.

## డిహెచ్ఓ ప్రభావతిదేవిచే పిహెచ్‌సి ఆకస్మిక తనిఖీ



శాంతిపురం, మే 22 ప్రభాతవార్త : స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం జిల్లా వైద్య అధికారిణి ప్రభావతి దేవి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈసందర్భంగా రికార్డులను పరిశీలించారు. గురువారం నిర్వహించే అడల్ట్ బిసిజి వేక్సినేషన్, ఆర్‌జిహెచ్ పోర్టల్ ఆన్‌లైన్ నమోదు గురించి తగు సూచనలు ఇచ్చారు. అలాగే నడింపల్లి గ్రామాన్ని సందర్శించి వాంతులు, విరేచనాలతో బాధపడుతున్న వారితో మాట్లాడారు. ఎవరూ భయాందోళనలు చెందవద్దని సూచించారు. మెరుగైన వైద్య సేవలు అందించాలని సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో డా॥ వంశీకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నామా.. ఆఫ్ఘనిస్తాన్‌లో ఉన్నామా..!

**వైసిపిని ప్రశ్నించిన బిజేపి రాష్ట్ర అధికార ప్రతినిధి భానుప్రకాష్ రెడ్డి**



తిరుపతి హెల్త్, మే 22 ప్రభాతవార్త : సార్వత్రిక ఎన్నికల తరువాత వైసిపి చేసిన అరాచకాలు దాదాపు 400 వీడియోలు అంతర్జాలంలో ఉన్నాయని, వీటిని పరిశీలిస్తే మనం ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నామా లేక ఆఫ్ఘనిస్తాన్‌లో ఉన్నామా అన్న సందేహం కలుగుతుందని బిజేపి రాష్ట్ర అధికార ప్రతినిధి భాను ప్రకాష్ రెడ్డి అనుమానాన్ని వ్యక్తం చేశారు. తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో బుధవారం మీడియా ముందు భాజాపా నేతలు వరప్రసాద్, పెనుబాల చంద్రశేఖర్, మల్లకుప్పం శేఖర్, నరేన్, నాదముని తదితరులతో కలిసి భాను మాట్లాడుతూ చట్టసభలు దేవాలయాలతో సమానం అన్నారు. అలాంటిది చంద్రగిరి, తాడిపత్రి, తెనాలి తదితర ప్రాంతాల్లో ఈవీఎం స్ట్రాంగ్ రూముల వద్ద వైసిపి గుండాలు అరాచకాలకు పాల్పడ్డారన్నారు. అన్నపూర్ణ లాంటి ఆంధ్రప్రదేశ్‌ను అప్పుల ప్రదేశ్‌గా మార్చారన్నారు. సిఎం జగన్ విదేశీ పర్యటన ఎన్నికల కౌంటింగ్ తర్వాత ఇక పర్మినెంట్‌గా జగన్ విదేశాలకు పరిమితమవ్వ వచ్చన్నారు. వైసిపి ప్రధాన నేతలు ప్రతిపక్షాలకు ఛాలెంజ్‌లు విసుగుతున్నారని విమర్శించారు. వైసిపి పతనం రోజుల్లోనే ఉందని జోస్యం చెప్పారు. వైకాపా దుర్మార్గపు వైఖరి పట్ల కేంద్ర ఎన్నికల సంఘం సీరియస్‌గా తీసుకోనున్నదన్నారు.

**వసంతమండపంలో**

## 108సార్లు నృసింహమంత్ర పారాయణం



తిరుమల,మే 22ప్రభాతవార్తప్రతినిధి: నృసింహస్వామి జయంతి సందర్భంగా బుధవారం ఉదయం వసంతమండపంలో వేదపండితులు 108సార్లు నృసింహ మంత్రాన్ని, నృసింహ అష్టోత్తర శతనామావళి, సుదర్శన మంత్రాన్ని 24సార్లు పారాయణం చేశారు. ప్రత్యేక పూజలతో నివేదనలు సమర్పించారు.

## గంగమ్మకు ప్రత్యేక పూజలు



తిరుపతి,మే 22ప్రభాతవార్త: తిరుపతినగరగ్రామదేవత తాతయ్యగుంట గంగమ్మ ఆలయంలో వారం రోజులు జరిగిన జాతర వేడుకలు ప్రశాంతంగా ముగియడంతో భక్తులు సంతృప్తి వ్యక్తం చేశారు. బుధవారం ఉదయం గంగమ్మ విశ్వరూపప్రతిమ చెంప నరకడంతో జాతర ముగిసింది. చివరిరోజు రాయలసీమ రంగస్థలి చైర్మన్ గుండాల గోపీనాధరెడ్డి గంగమ్మ తల్లిని దర్శించుకుని పూజలు చేశారు. ఆలయ అర్చకులు అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు. భక్తులు అందరూ ఎంతో సంయమనంతో జాతరలో పాల్గొని ప్రశాంతంగా మొక్కులు తీర్చుకోవడం ఆనందంగా ఉందన్నారు.

## వేంకటాచలమహత్యం పుస్తకావిష్కరణ



తిరుమలలో వెంగమాంబ జయంతి వేడుకల్లో భాగంగా బుధవారం సాయంత్రం వేంకటాచల మహత్యం పుస్తక ఆవిష్కరణ జరిగింది. విశాఖ శారదాపీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి స్వామి, టిటిడి ఈఓ ఏవి ధర్మారెడ్డి, జెఈఓ గౌతమి, శ్వేత డైరెక్టర్ భూమన్ పాల్గొన్నారు.

ప్రభాతవార్త-తిరుమల

## బిపి అగ్రహారంలో వైభవంగా జాతర సంబరాలు

శ్రీకాళహస్తి,మే 22 ప్రభాతవార్త : శ్రీకాళహస్తి పట్టణంలో అంతర్భాగమైన బిపి అగ్రహారంలో బుధవారం జాతర సంబరాలు చోటు చేసుకున్నాయి. సమీపంలోని ఎ.ఎం పుత్తూరు, అరవకొత్తురు, దొమ్మర మిట్టల్లో ఘనంగా జాతరలను నిర్వహించారు. దొమ్మర మిట్టలో కొన్ని సంవత్సరాలుగా జాతర నిర్వహించలేదు. కాగా ఎ ఎం పుత్తూరులో ఈ ఏడాది అంగరంగవైభవంగా నిర్వహించారు.

**బిపి అగ్రహారంలో సంబరాలు:**

బిపి అగ్రహారంలో బుధవారంజాతర సందర్భంగా సంబరాలు చోటు చేసుకున్నాయి. రాత్రి అమ్మవారిని చక్కగా ముస్తాబు చేసి సప్పరంలో ప్రతిష్టించి ముసుగు తొలగించారు. బలి ఇచ్చి గ్రామోత్సవాన్ని నిర్వహించారు. జాతర సందర్భంగా పానగల్‌లోలని పొన్నాలమ్మ గుడి వరకు విద్యుత్ దీపాల శోభతో ముస్తాబు చేసారు. గంగమ్మ జాతర సందర్భంగా విద్యుత్ దీపాల అమ్మవార్లను దించారు. మేళ తాళాలతో, పంబజోళ్ళ మోతతో తప్పెట్ల దరువుతో మందుబాబులు నాట్యాలు చేస్తుండగా అమ్మవారి గ్రామోత్స వం శ్రీరామనగర్ కాలనీ, బాలాజి కాలనీల మీదుగా గ్రామోత్స వం సాగింది. ఉదయం బిపిఅగ్రహారంలోని నడివీధిలో అమ్మవారిని స్థావరం వద్ద ప్రతిష్టించారు. అక్కడ ఉదయం నుంచి భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. కొందరువేపాకు చీరలను ధరించి అమ్మవారికి వేయి కళ్ళ దుత్తలతో మొక్కులు తీర్చుకున్నారు. ఇక అగ్రహారంలోని గంగమ్మ ఆలయం, ప్రాజెక్టు వీధిలోని గంగమ్మ చెట్టు వద్ద భారీ ఎత్తున జనం పూజలు నిర్వహించారు. జాతర సందదర్భంగా అగ్రహారం, ప్రాజెక్టు వీధుల్లో మాంసం దుకాణాలు విచ్చల విడిగా వెలిసినాయి. ఇక జంతు బలులు సాధారణంగా జరిగాయి. రెండేళ్ళుగా జాతరను చూడని జనం ఈ ఏడాది జనంతో నిర్వహించటంతో సంబరాలు మిన్ను ముట్టాయి. జాతర కమిటి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందే కట్టడి చేసారు. ఇక డివైయస్‌పి విశ్వనాధం సారధ్యంలో సిఐ శ్రీనివాసులు, ఎస్ఐ సంజీవ్‌కుమార్‌లు బందోబస్తు నిర్వహించారు.



ఎఎం పుత్తూరులో వెలసిన గంగమ్మ అమ్మవారు

## శివయ్య ఆదాయం రూ.1.42కోట్లు



శ్రీకాళహస్తి, మే 22 ప్రభాతవార్త : శ్రీకాళహస్తీశ్వరాలయంలో బుధవారం స్వామిఅమ్మవార్ల హుండీల లెక్కింపుతో పాటు పరివారదేవతల హుండీలను లెక్కించారు. హుండీ లెక్కింపులో భాగంగా రూ.1,48, 89,870కోట్లు వచ్చినట్లు ఇఓ ఎస్‌వి.నాగేశ్వరరావు తెలిపారు. ఇందులో బంగారు 000.072.000, వెండి 487.800కిలోలు వచ్చినట్లు తెలపగా, విదేశీ కరెన్సీ నోట్లు 124 వచ్చినట్లు తెలిపారు. గత నెల హుండీ లెక్కింపు 24ఏప్రిల్‌న నిర్వహించామన్నారు. ఇఓ ఎస్‌వి.నాగేశ్వరరావు, ఎసి మల్లికార్జున ప్రసాద్ పలువురు ఆలయాధికారులు పాల్గొన్నారు.